

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక



TV6 NATIONAL NEWS CHANNEL



సంపుటి : 05 సంచిక : 225 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 17 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## చంద్రునిపైకి 'ఘోస్ట్' ప్రయోగం



అంతరిక్ష ప్రయోగాలకు ఈ మధ్యకాస్త గ్యాప్ వచ్చింది. అయితే 2025 ఆరంభంలోనే ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ స్పేస్ఎక్స్ తన ప్రయోగాలను మొదలుపెట్టింది.

హాథ్రోన్: అంతరిక్ష ప్రయోగాలకు ఈ మధ్యకాస్త గ్యాప్ వచ్చింది. అయితే 2025 ఆరంభంలోనే ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ స్పేస్ఎక్స్ మిగతా 2లో

## కాల్పుల విరమణ ఒప్పందం వేళ.. గాజాపై విరుచుకుపడిన ఇజ్రాయెల్



పదిహేను నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ బుధవారం ఇజ్రాయెల్-హమాస్‌లు ఓ అంగీకారానికి వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్ గాజాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది.

పదిహేను నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇజ్రాయెల్-హమాస్‌లు ఓ అంగీకారానికి వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్ గాజాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. మిగతా 2లో

## ఏపీకి కొత్త పరిశ్రమలు



- కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధిలో ఏపీ ముందుకు దూసుకెళ్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.
- నాయుడుపేటలో గురువారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు.
- మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలవుతుందని చెప్పారు.

ఉమ్మడి నెల్లూరు జిల్లా: కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధిలో ఏపీ ముందుకు మిగతా 2లో


# నేడే ఏపీ కేబినెట్ భేటీ..

ఏపీ సచివాలయంలో
సీఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం
కేబినెట్ భేటీ జరగనుంది.
ఉదయం 11 గంటలకు
ప్రారంభంకానున్న కేబినెట్ సమావేశం
ఈ సమావేశంలో
కీలక అంశాలపై చర్చించనున్నారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై
చర్చించనున్న కేబినెట్
సంక్షేమ పథకాలపై ఈ భేటీలో
చర్చించనున్నారు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం
బనకచర్ల ప్రాజెక్టు పై అభ్యంతరాలు
వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.
కేబినెట్ భేటీ అనంతరం
మంత్రులతో సమావేశం కానున్న చంద్రబాబు



ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం కేబినెట్ భేటీ జరగనుంది. ఈ క్రమంలో రేపు ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది. మిగతా 2లో

## ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీ



- సౌకర్యాల లేమిపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం
- మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు.

ఏలూరు: మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను పరిశీలించారు. మిగతా 2లో

## త్వరగా షాదీఖానా నిర్మాణం పూర్తి చేస్తాం



- బనగానపల్లెలో షాదీఖానాను పునః నిర్మాణ పనులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు.
- ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం కోటి రూపాయలు, తాను సొంతంగా రూ.30 లక్షలు నిధులతో షాదీఖానా నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు.
- గత టీడీపీ ప్రభుత్వంలో కొంతవరకు పనులు జరిగాయని గుర్తుచేశారు.


నంద్యాల : బనగానపల్లెలో షాదీఖానాను పునః నిర్మాణ పనులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం కోటి రూపాయలు, తాను సొంతంగా రూ.30 లక్షలు నిధులతో షాదీఖానా నిర్మాణానికి మిగతా 2లో

## అత్యధిక జనాభా గల నగరం..

# ప్రయాగ్‌రాజ్ ప్రపంచ రికార్డు..

### మహాకుంభమేళా జనసంద్రంతో హోరెత్తిపోతోంది.

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న
మహాకుంభమేళా జనసంద్రంతో హోరెత్తిపోతోంది.
144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే అరుదైన మహా
కుంభం కావడంతో దేశవిదేశీ భక్తులు,
సాధువులు తండోపతండాలుగా తరలివస్తున్నారు.
జనవరి 16 పుష్య పౌర్ణమి భోగి పండుగ నాడు
కుంభమేళా ప్రారంభం కాగా.. మకర సంక్రాంతి
రోజున రికార్డు స్థాయిలో భక్తులుద
త్రివేణి సంగమానికి హాజరయ్యారు.




ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా జనసంద్రంతో హోరెత్తిపోతోంది. 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే అరుదైన మహా కుంభం కావడంతో దేశవిదేశీ భక్తులు, మిగతా 2లో

## ఇస్రో సరికొత్త చరిత్ర..

# ఆ మూడు దేశాల సరసన భారత్

భారత అంతరిక్ష పరిశోధనా
సంస్థ (ఇస్రో) సరికొత్త
చరిత్ర సృష్టించింది.
ఇటీవల ఇస్రో పంపించిన పోలార్ శాటిలైట్
లాంచ్ వెహికల్-సీ60 (పీఎస్ఎల్వీ)లో జంట
ఉపగ్రహాల అనుసంధానం
విజయవంతం అయినట్టు
ఇస్రో తాజాగా వెల్లడించింది.



ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల ఇస్రో పంపించిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 (పీఎస్ఎల్వీ)లో జంట ఉపగ్రహాల అనుసంధానం విజయవంతం అయినట్టు ఇస్రో తాజాగా వెల్లడించింది. దీంతో, ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ రికార్డుల్లో ఎక్కింది. మిగతా 2లో

## కాళేశ్వరం-మంథని-రామగిరికోటను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయండి



- సరస్వతి, గోదావరి పుష్కరాల నిర్వహణకు చేయూతనివ్వండికేంద్ర మంత్రికి శ్రీధర్‌బాబు వినతి
- గజేంద్రసింగ్ షెకావత్‌తో శ్రీధర్‌బాబు
- తెలంగాణలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలుగా గుర్తింపు పొందిన 'కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం-మంథని- రామగిరి కోట'లను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు..కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్రసింగ్ షెకావత్కు విజ్ఞప్తిచేశారు.

ఢిల్లీ: తెలంగాణలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలుగా గుర్తింపు పొందిన మిగతా 2లో

స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ ముఖ్య
నేతలకు ఏఐసీసీ దిశానిర్దేశం
ఎన్నికల్లో సత్తా చాటేలా
ఇప్పట్నుంచే ప్రణాళికలు
రూపొందించుకోవాలి
అన్ని స్థాయిల నేతలను
అప్రమత్తం చేయాలి
కనీసం 80 శాతం విజయాలు
నమోదయ్యేలా చూడాలి
మంత్రులు ఏమాత్రం ఉదాసీనంగా
వ్యవహరించొద్దన్న కేసీ వేణుగోపాల్
కేబినెట్ పనితీరుపై హైకమాండ్‌కు
ఎప్పటికప్పుడు నివేదికలు
అందుతున్నాయని వెల్లడి
సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్,
మంత్రులతో ఢిల్లీలో కీలక భేటీ
వివిధ అంశాలపై రెండున్నర
గంటలపాటు చర్చ
ఫిబ్రవరిలో రాష్ట్రంలో రాహుల్‌గాంధీ
సభ ఉంటుందన్న పీసీసీ చీఫ్
నెలాఖరుకల్లా నామినేటెడ్
పదవులు భర్తీ చేస్తామని వెల్లడి

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలకు సంబంధించి పోస్టర్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. మిగతా 2లో

## మార్చిలోగా

# పూర్తి చేయాలి

### ఢిల్లీ ఎన్నికలు.. కీలక హామీల పోస్టర్లు విడుదల చేసిన రేవంత్‌రెడ్డి



**జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళులు**

తెలంగాణ యోధుడు, ఉత్తమ పార్లమెంటేరియన్, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు నివాళులు అర్పించారు.తెలంగాణ సాకారంలో జైపాల్ రెడ్డి పోషించిన పాత్ర ప్రజలెప్పుడూ మరిచిపోలేరని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ సాధన కోసం నిశ్శబ్ద సైనికుడిలా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం చేసి అత్యంత కీలక పాత్ర పోషించిన మట్టి బిడ్డ అని కొనియాడారు. రాజకీయాల్లో నిష్కళంక నేతగా, విలువలకు ప్రతీకగా జైపాల్ రెడ్డి నిలిచారన్నారు. వారి ఆశయాలు, ఆకాంక్షలను ముందుకు తీసుకుపోవడంలో ప్రతి ఒక్కరు పాటుపడాలని సీఎం పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పెడుతున్న కేసులు..

# మా ఘనతను తుడిచేయలేవు

ముఖ్యమన్న కేటీ ఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న

ప్రతి రూపాయికి లెక్క ఉంది
ఫార్ములా-ఈ కారు రేసు.. మంత్రిగా
నేను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటి
.హైదరాబాద్లో ఫార్ములా ఈ-రేసు నిర్వహణ అనేది తాను
మంత్రిగా తీసుకున్న అత్యంత ప్రతిష్ఠాత్మక నిర్ణయాల్లో ఒకటని అన్నారు.



హైదరాబాద్: ఈడీ విచారణకు హాజరయ్యే ముందు 'ఎక్స్' వేదికగా మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్లో ఫార్ములా ఈ-రేసు నిర్వహణ అనేది తాను మంత్రిగా తీసుకున్న అత్యంత ప్రతిష్ఠాత్మక నిర్ణయాల్లో ఒకటని అన్నారు. ఆనాడు రేసర్లు అందరూ హైదరాబాద్ నగరాన్ని కీర్తించారని తెలిపారు. తనకెప్పుడూ హైదరాబాద్ బ్రాండ్ కేసులు ఆ ఘనతను తుడిచేయలేవని చెప్పారు."పారదర్శకంగా రూ.46 కోట్లు బ్యాంక్ టు బ్యాంక్ విధానంలో చెల్లించిన తర్వాత అవినీతి ఎక్కడిది...? మనీ లాండరింగ్ ఎక్కడిది? ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు.. ప్రతి పైసాకు లెక్క ఉంది. ఫార్ములా ఈ రేస్ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది. ఎలాంటి అవినీతి మిగతా 2లో

# చంద్రునిపైకి 'ఘోస్ట్' ప్రయోగం

మొదటి పేజీ తరువాయి

తన ప్రయోగాలను మొదలుపెట్టింది. చంద్రుడిపై అన్వేషణలో భాగంగా.. ఒకే రాకెట్‌తో ఏకంగా రెండు ల్యాండర్లను విజయవంతంగా ప్రయోగించింది. తద్వారా ఒకేసారి రెండు మిషన్లను ప్రారంభించినట్లైంది!. భారత కాలమానం ప్రకారం.. బుధవారం ఉదయం ఈ ప్రయోగం జరిగింది. ఫ్లోరిడాలోని నాసా కెనెడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ బ్లూ ఘోస్ట్-1, ఐస్పేస్‌కు చెందిన హకుటో-ఆర్2లను ల్యాండర్‌లను మోసుకెళ్లింది. చంద్రుడిపై పరిశోధనలకుగానూ స్పేస్‌ఎక్స్ వీటిని ప్రయోగించింది. ఈ రెండు వేర్వేరు దేశాలకు మాత్రమే కాదు.. వేర్వేరు టెక్నాలజీలకు చెందినవి కూడా. ఆయా నిర్ణీత రోజుల్లో అవి చంద్రుడి మీదకు దిగనున్నాయి. ఇంతకీ ఇవి స్విచ్ఛాఫ్ అయ్యేలోపు ఎలాంటి పనులు చేస్తాయంటే..

## కాల్పుల విరమణ ఒప్పందం వేళ.. గాజాపై విరుచుకుపడిన ఇజ్రాయెల్

గాజా కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి రానున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ గాజాపై పెద్దఎత్తున విరుచుకుపడింది. ఈ చర్యలతో స్థానికులు భయభ్రాంతులకు గురయినట్లు సివిల్ ఎమర్జెన్సీ సర్వీస్ వెల్లడించింది. దాడిలో పదుల సంఖ్యలో భవనాలు కుప్పకూలగా..పలువురు గాయపడినట్లు పేర్కొంది.అక్టోబరు 7, 2023న సరిహద్దులు దాటి ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించి 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చి, 250 మందిని బందీలుగా చేసుకోవడం ద్వారా హమాస్ మధ్య ఆసియాలో యుద్ధానికి బీజం వేసింది. హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా, హూతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడులకు దిగాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేల మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు. ఈ యుద్ధాన్ని నివారించడానికి ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని నెలలుగా కాల్పుల విరమణ కోసం ఈజిప్టు, ఖతార్ ఇరుపక్షాలతో చర్చలు జరుపుతూ వచ్చాయి.ఈ ఒప్పందానికి అమెరికా మొదటినుంచి మద్దతుగా ఉంది. ప్రస్తుతం జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఖతార్ మధ్యవర్తిత్వం వహించింది. ఎట్టకేలకు కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించినట్లు హమాస్ తెలిపింది. అయితే ఒప్పందం తుది ముసాయిదాపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం పేర్కొంది. మరోవైపు తాజా ఒడంబడికకు నెతన్యాహు క్యాబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ లాంఛనం పూర్తికావచ్చని భావిస్తున్నారు. ఈ ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి వస్తుందని ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్‌థానీ ప్రకటించారు.

# త్వరగా షాదీఖానా నిర్మాణం పూర్తి చేస్తాం



శ్రీకారం చుట్టామని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కొంతవరకు పనులు జరిగాయని గుర్తుచేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం షాదీఖానా నిర్మాణాన్ని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్లక్ష్యం వల్ల షాదీఖానా పూర్తికాలేదని చెప్పారు. ప్రజాధనం భారీగా వృథా అయ్యిందన్నారు. వీలైనంత త్వరగా షాదీఖానా నిర్మాణం పూర్తి చేసి ముస్లిం మైనార్టీలకు అంకితం చేస్తామని తెలిపారు. ఒక ఎకరా 17 సెంట్ల వక్ఫ్ బోర్డు భూమి అన్యాక్రాంతం అయిందన్నారు. పాత బంగ్లా వద్ద ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

## కాళేశ్వరం-మంథని-రామగిరికోటను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయండి

మొదటి పేజీ తరువాయి

'కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం- మంథని- రామగిరి కోట'లను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు..కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్రసింగ్ షెకావత్కు విజ్ఞప్తిచేశారు. ఆయన బుధవారం ఇక్కడ కేంద్ర మంత్రిని కలిసి ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. "కాళేశ్వర ముక్తేశ్వరాలయానికి వెయ్యేళ్ల చరిత్ర ఉంది. గోదావరి నది ఒడ్డున వెలిసిన ఈ ఆలయం గర్భగుడిలో ఎక్కడా లేని విధంగా ముక్తేశ్వరుడు, కాళేశ్వరుడి పేరుతో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయి. ఈ ఏడాది మేలో ఇక్కడ నిర్వహించే సరస్వతి పుష్కరాలకు 30-40 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా. 2027లో ఇక్కడే?దావరి పుష్కరాలు జరగనున్నాయి. అప్పుడు కోటి మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఈ రెండు కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాం. దీన్ని ఆచరణలో పెట్టడానికి కేంద్రం సహకారం అందించాలి. 1,200 ఏళ్ల చరిత్ర ఉన్న రామగిరి కోటకు ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన లక్షణాలన్నీ ఉన్నాయి. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద చేర్చి ఈ కోటను మెగా టూరిజం హబ్ అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి" అని శ్రీధరాబాబు కేంద్ర మంత్రిని కోరారు.

## అత్యధిక జనాభా గల నగరం.. ప్రయాగ్‌రాజ్ ప్రపంచ రికార్డు..

మొదటి పేజీ తరువాయి

సాధువులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. జనవరి 16 పుష్య పౌర్ణమి భోగి పండుగ నాడు కుంభమేళా ప్రారంభం కాగా.. మకర సంక్రాంతి రోజున రికార్డు స్థాయిలో భక్తులు త్రివేణి సంగమానికి హాజరయ్యారు. ఇసుక వేసినా రాలదనే స్థాయిలో ఆ ప్రాంతమంతా భక్తకోటితో కిక్కిరిపోయింది. దీంతో.. ప్రయాగ్‌రాజ్ జనాభా ఒక్కసారిగా విపరీతంగా పెరిగిపోయింది. ఆ ఒక్కరోజునే ఏకంగా 4 కోట్ల మందికిపైగా ప్రజలు ప్రయాగ్‌రాజ్‌లో అమృత స్నానాలు చేసినట్లు ప్రభుత్వ నివేదికలు వెల్లడించాయి. దీనికి తోడు జిల్లా జనాభా 70 లక్షలను కూడా కలుపుకుంటే..ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన నగరంగా ప్రయాగరాజ్ నిలిచినట్లైంది.జనవరి 16న ప్రారంభైన ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళాకు జనాలు పోటెత్తుతున్నారు. ఈ 45 రోజుల్లో 40 కోట్ల మందికి పైగా పవిత్ర స్నానాలు చేస్తారని అంచనా. తొలిరోజునే 1.75 కోట్ల మంది భక్తులు హాజరయ్యారు. రెండో రోజు మకర సంక్రాంతి సందర్భంగా ఇంతకు రెట్టింపు సంఖ్యలో తరలివచ్చారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ నివేదికల ప్రకారం.. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా సుమారు 3.5 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో అమృత స్నానాలు చేశారు. కనివినీ ఎరుగని రీతిలో భక్తులు తరలిరావడంతో ఒక్కసారిగా ప్రయాగ్‌రాజ్ జనాభా ఒక్కసారిగా పెరిగిపోయి..ఆ ఒక్కరోజు ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన నగరంగా రికార్డు సృష్టించింది.

## ఇస్రో సరికొత్త చరిత్ర.. ఆ మూడు దేశాల సరసన భారత్

మొదటి పేజీ తరువాయి

ఇప్పటి వరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇస్రోకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో నుంచి గత ఏడాది డిసెంబరు 30వ తేదీన ఇస్రో.. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 (పీఎస్‌ఎల్‌వీ)లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. అయితే, షార్‌లోని ప్రయోగ వేదిక నుంచి పీఎస్‌ఎల్‌వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడు సార్లు ప్రయత్నించగా.. పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది.ఈ క్రమంలో తాజాగా ఉపగ్రహాల అనుసంధానం చేపట్టగా విజయవంతం అయినట్టు ఇస్రో ట్విట్టర్ వేదికగా వెల్లడించింది. ఈ మేరకు స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఇస్రో తెలిపింది. ఈ క్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్ ను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఇందుకు శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది.మరోవైపు.. ఇస్రో విజయంపైపప్రధాని మోదీ స్పందించారు. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా.. ఇస్రో శాస్త్రవేత్తలకు మోదీ అభినందనలు తెలిపారు. ట్విట్టర్‌లో మోదీ..'ఉపగ్రహాల స్పేస్ డాకింగ్‌ను విజయవంతంగా ప్రదర్శించినందుకు ఇస్రోలోని మన శాస్త్రవేత్తలకు, అంతరిక్ష సోదరులకు అభినందనలు. రాబోయే రోజుల్లో భారత్ యొక్క ప్రతిష్టాత్మక అంతరిక్ష కార్యకలాపాలకు ఇది ఎంతో ముఖ్యమైనది. మీ అందరికీ అభినందనలు' అంటూ కామెంట్స్ చేశారు.

# ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీ

మొదటి పేజీ తరువాయి

రోగులకు అందిస్తున్న సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో సౌకర్యాలు, సేవలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య కళాశాల స్థాయిలో సౌకర్యాలు లేవని అసహనం వ్యక్తం చేశారు. రోగులను తీసుకెళ్లేందుకు వీల్‌ఛైర్లు కూడా లేకపోవడం దారుణమన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. శౌచాలయాల నిర్వహణ దారుణంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చేపట్టిన అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని.. లేని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏలూరు ఆస్పత్రి వైద్య సిబ్బందిపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిని ఇవాళ(గురువారం) మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపీ సేవలు సరిగా అందకపోవడంపై ఆస్పత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నడవలేని స్థితిలో ఉన్న రోగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయకపోవడంపై సిబ్బందిపై మంత్రి మనోహర్ మండిపడ్డారు. వైద్య సేవలు అందుతున్న తీరుపై రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మగవారికి, మహిళలకు విడివిడిగా ఓపీ సేవలు అందేలా చూడాలని సూచించారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి మనోహర్ హెచ్చరించారు.ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో టాయిలెట్స్, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంపై అధికారులను మంత్రి నిలదీశారు. నెల రోజుల్లో ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రిలో వివిధ విభాగాలను మంత్రి మనోహర్ పరిశీలించారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. సిబ్బంది కొరత త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# మార్చిలోగా పూర్తి చేయాలి

ఢిల్లీలో 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా రేవంత్రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను తాము నెరవేర్చుతున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు."తెలంగాణలో మేము ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నాం. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. విజయవంతంగా ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో 55 వేల ఉద్యోగాలు కల్పించాం. తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోంది. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వాలి" అని రేవంత్‌రెడ్డి కోరారు.

**కాంగ్రెస్ ఎన్నికల హామీలు..**

**రూ.500లకే ఎల్పీజీ గ్యాస్ లిండర్ 300 యూనిట్ల**

**ఉచిత కరెంట్ ఉచిత రేషన్ కిట్లు**

యువ ఉడాన్ యోజన: ఏడాదిపాటు నిరుద్యోగ యువతకు ప్రతి నెలా .8,500ప్యారీ దీదీ యోజన: మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం జీవన్ రక్ష యోజన: రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా.70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీ కి ఒకేవిడతలో ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.'మార్చిలోగా జీహెచ్‌ఎంసీ సహా అన్ని స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలి. ఆ ఎన్నికల్లో సత్తా చాటేలా ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నేతలను అప్రమత్తం చేయాలి. పార్టీ గుర్తులపై జరిగే ఎన్నికలను తొలుత నిర్వహించాలి. తర్వాత మిగతా ఎన్నికలను నిర్వహించేలా కార్యాచరణ తీసుకోవాలి. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్న దృష్ట్యా కనీసం 80 శాతం విజయాలు నమోదు చేయాలి. రాష్ట్ర మంత్రులు ఎంతమాత్రం ఉదాసీనంగా ఉండొద్దు. జిల్లాల్లో విస్తృతంగా పర్యటించాలి. ముఖ్య నేతలు కూడా స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..' అని రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఎన్నికల్లో ఫలితాల ఆధారంగానే రాబోయే రోజుల్లో నేతలకు పదవుల పంపకాలు ఉంటాయని స్పష్టం చేసింది.

**'స్థానిక' సంసిద్ధతపై ఆరా**

రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీకాలం గత ఏడాది ఫిబ్రవరితోనే ముగిసింది. మండల, జిల్లా పరిషత్‌ల పదవీకాలం గత జూలైతో పూర్తయ్యింది. ఇక ఈ నెల 26వ తేదీకి ఒకటీ రెండు మినహా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీ కాలం కూడా ముగియనున్న నేపథ్యంలో ఏఐసీసీ వాటి ఎన్నికలపై దృష్టి సారించింది. రాష్ట్రంలో పార్టీ సంసిద్ధతపై ఆరా తీసింది. ఈ నేపథ్యంలోనే పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలతో ఢిల్లీలోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో కేసీ పలు అంశాలపై రాష్ట్ర నేతలకు దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే. ఆ సమావేశానికి కొనసాగింపుగా ఢిల్లీ వేదికగా ఈ కీలక భేటీని నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, కొండ సురేఖ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, పార్టీ పనితీరు, స్థానిక ఎన్నికలు, సంస్థాగత నిర్మాణం, రాహుల్‌గాంధీ సభ తదితర అంశాలపై సుమారు రెండున్నర గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. బీసీ కుల గణనపై కూడా చర్చించినట్లు తెలిసింది.



**ప్రభుత్వ పథకాలు వివరించిన నేతలు**

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను కేసీ వేణుగోపాల్‌కు రాష్ట్ర నేతలు వివరించారు. రైతు కూలీలకు కూడా ఏడాదికి రూ.12 వేలు ఆర్థికసాయం అందజేయనుండటం, కొత్త రేషన్ కార్డుల జారీ, నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం తదితరాలపై తాజా వివరాలు అందజేశారు. ఈ నేపథ్యంలో కేసీ మాట్లాడారు.

**కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపాలన్న కేసీ**

మంత్రుల పనితీరుపై ఎప్పటికప్పుడు అధిష్టానానికి నివేదికలు అందుతున్నాయని, ఇన్‌చార్జి మంత్రులు తమ తమ జిల్లాల కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపేలా బాధ్యత తీసుకోవాలని కేసీ వేణుగోపాల్ సూచించారు. జీహెచ్‌ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, ఆయా ఎన్నికల్లో విజయడంకా మోగించడంపై దిశానిర్దేశం చేశారు. పీసీసీకి సంబంధించి సంస్థాగత పునర్నిర్మాణంతో పాటు జిల్లాల్లో ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మిగిలిపోయిన నామినేటెట్ పదవులు, కార్పొరేషన్ చైర్మన్ల నియామకం తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు. త్వరలో రాష్ట్రంలో నిర్వహించనున్న రాహుల్‌గాంధీ సభ విజయవంతం చేసేలా రూపొందించిన ప్రణాళికలపై చర్చించారు.

**కష్టపడి పనిచేస్తున్న వారికే పదవులు**

ఈ నెలాఖరుకల్లా నామినేటెడ్ పదవులు, పెండింగ్ కార్పొరేషన్ చైర్మన్ల పదవులు భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో ఉన్న వారికే పదవులు దక్కుతాయని చెప్పారు. కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక ఎన్నికలు, పీసీసీ కూర్పు ఇతర అంశాలపై చర్చించామని తెలిపారు. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్‌గాంధీ సభ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం, పార్టీ పనితీరు భేషుగ్గా ఉందని కేసీ వేణుగోపాల్ ప్రశంసించారన్నారు. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్టానం పెద్దలు కలిసి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

# కాంగ్రెస్ పెడుతున్న కేసులు.. మా ఘనతను తుడిచేయలేవు

మొదటి పేజీ తరువాయి

జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుంది. సీఎం రేవంత్ రెడ్డికి దూరదృష్టి లేకపోవడం వల్లే ఏకపక్షంగా తరువాతి సీజన్ రద్దు చేశారు. తప్పు లేకపోయినా ఏదో కాలం వెల్లదీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. తప్పకుండా త్వరలోనే నిజం తెలుస్తుంది" అని కేటీఆర్ తెలిపారుఫార్ములా ఈ-కార్ రేసింగ్ మనీ లాండరింగ్ కేసులో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు ఈడీ విచారణను ఎదుర్కొనున్నారు.ఈ నేపథ్యంలో ఫార్ములా రేసింగ్ లో నిధులు దుర్వినియోగం అయ్యాయన్న ఆరోపణలను ఆయన ఖండించారు."హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసింగ్ ని హోస్ట్ చేయడం మంత్రిగా నా అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్ణయాలలో ఒకటి.అంతర్జాతీయ రేసర్లు %ఇ% ఇ-మొబిలిటీ పరిశ్రమల పెద్దలు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసించడం నేను గర్వంగా భావిస్తున్నాను. సీఎం రేవంత్ రెడ్డి పనికిమాలిన కేసులు, రాజకీయ కుట్రలు నన్నేం చేయలేవు.ఎఫ్ వోకి రూ. 46 కోట్లు బ్యాంక్-టు- బ్యాంక్ లావాదేవీ ద్వారా చెల్లించబడింది. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాలేదు. ప్రతి రూపాయికి క్లియర్ గా లెక్క ఉన్నపుడు..ఇందులో అవినీతి దుర్వినియోగం, మనీ లాండరింగ్ ఎక్కడ ఉంది?. త్వరలోనే నిజాలు బయటికి వస్తాయి. న్యాయం కోసం మా పోరాటాన్ని ఎప్పటికీ కొనసాగిస్తాం.." అంటూ కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా ట్వీట్ చేశారు.ఈడీ విచారణకు ముందు ఫార్ములా కేసుపై మాజీ మంత్రి కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా-ఈని తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచ పటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా తాను భావిస్తానని వెల్లడించారు.మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఈడీ విచారణను ఎదుర్కోనున్నారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. నేటి ఉదయం 10:30 గంటలకు ఈడీ ముందు విచారణకు హాజరుకానున్నారు కేటీఆర్. అయితే ఈడీ విచారణకు ముందు ఫార్ములా కేసుపై మాజీ మంత్రి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా సంచలన కామెంట్స్ చేశారు.ఫార్ములా-ఈని తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచ పటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. ఈ రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ- మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తడం జరిగిందని గుర్తుచేశారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవని తెలిపారు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా తాను భావిస్తానని వెల్లడించారు. ఫార్ములా - ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపిందని చెప్పుకొచ్చారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలని.. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నానన్నారు.

**అక్రమాలకు మహా ఊతం**



రాష్ట్ర ప్రభుత్వం పంపిన 46 కోట్ల రూపాయల డబ్బులు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. కేవలం బ్యాంక్ లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉందన్నారు. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదని, ప్రతీనయా పైసాకు లెక్క ఉందని స్పష్టం చేశారు. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లనే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందని అన్నారు. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు, కేసులు, విచారణల పేరుతో ఈ అంశాన్ని లాగుతోందని మండిపడ్డారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుందని... ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయన్నారు. అప్పటిదాకా న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు.ఫార్ములా-ఈ కారు రేసును తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచపటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ఫార్ములా-ఈ ఈ రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ-మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా నేను భావిస్తాను. ఫార్ములా-ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపింది. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలి. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నా..రాష్ట్ర ప్రభుత్వం పంపిన రూ.46 కోట్లు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగింది. కేవలం బ్యాంకు లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉంది. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి నయా పైసాకూ లెక్క ఉంది. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉంది?. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లింది. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు కేసుల విచారణ పేరుతో ఈ అంశాన్ని లాగుతున్నది. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుంది. ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయి. అప్పటిదాకా న్యాయం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# నేడే ఏపీ కేబినెట్ భేటీ..

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం పై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే సంక్షేమ పథకాలపై ఈ భేటీలో చర్చించనున్నారు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చలు జరుపనున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా హామీలు , పలు కంపెనీలకు భూముల కేటాయింపులు, వైన్ షాపుల్లో 10 శాతం గీత కార్మికులకు కేటాయించడం తదితర అంశాలపై కూడా చర్చించనున్నట్టు సమాచారం. కేబినెట్ భేటీ అనంతరం తాజా రాజకీయ పరిణామాలు, పాలనా పరమైన అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రేపు కేబినెట్ భేటీ జరగనుంది. రేపు ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది. ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై చర్చించనున్నారు. దీంతో పాటు పలు సంక్షేమ పథకాలపై కేబినెట్ భేటీలో చర్చించబోతున్నారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ విషయంపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు.రైతు భరోసా హామీలు, పలు కంపెనీలకు భూముల కేటాయింపులు, వైన్ షాపుల్లో 10 శాతం గీత కార్మికులకు కేటాయించడం తదితర అంశాలపై కూడా చర్చించబోతున్నట్టు సమాచారం. కేబినెట్ భేటీ అనంతరం మంత్రులతో చంద్రబాబు సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు, పాలనాపరమైన అంశాలపై చంద్రబాబు చర్చించే అవకాశం ఉంది. అతడు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అసలు సైఫ్ అలీఖాన్ ఇంట్లో ఏం జరిగింది? వైద్యులు ఏమంటున్నారు? సైఫ్, కరీనా బృందాలు ఘటనపై ఏం చెబుతున్నాయి? అనే విషయాలను తెలుసుకుందాం..

## జనవరి 16న సైఫ్ ఇంట్లో ఏం జరిగింది:

సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది.ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది.ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది.సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు.ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబసభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు.ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు.సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు.సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు.న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది.సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించారు.నటుడు






# ఏపీకి కొత్త పరిశ్రమలు

మొదటి పేజీ తరువాయి

దూసుకెళ్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. నాయుడుపేటలో గురువారం) మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలవుతుందని చెప్పారు. మహిళలకు మూడు సిలిండర్లు, 64 లక్షల మందికి 30వ తేదీన పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. వెనక్కి వెళ్లిన పరిశ్రమలన్నీ తిరిగి మళ్లీ రాష్ట్రానికి వస్తున్నాయి..కొత్త పరిశ్రమలు క్యూ కడుతున్నాయని అన్నారు. శ్రీ సిటీని అభివృద్ధి చేసి ఉద్యోగ అవకాశాలు మెండుగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూళ్లూరుపేట నియోజకవర్గానికి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ సంబంధించి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలి - ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్ మూర్తి



హనుమకొండ **(కదిలించే వార్త) జనవరి 16:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్ మూర్తి అన్నారు. నగరంలోని రాంనగర్లో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మూర్తి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో ఉంటూ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు వెంటనే గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 7200 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. విద్యార్థులు వారు చదివిన కళాశాలలో చదువు అయిపోయిన తర్వాత సర్టిఫికెట్స్ తీసుకుందామంటే విద్యా సంస్థల యజమానులు స్కాలర్షిప్లు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించి రాష్ట్రానికి విద్య శాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, పరిమళ,జిల్లా సహాయ కార్యదర్శి అనూష తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా కురబలకోట బస్సు బోల్తా



కురబలకోట మండలం**(కదిలించే వార్త) జనవరి 16:** కురబలకోట మండలంలోని అంగళ్లు సమీపాన గురువారం వేకువజామున బస్సు బోల్తా పడ్డ సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో మదనపల్లి డిఎస్పి కొండయ్య నాయుడు, సీఐలో రామచంద్ర, రమేష్, కళా వెంకటరమణ ఆగమేఘాలపై కురబలకోట మండలానికి చేరుకున్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురం నుండి బెంగళూరుకు వెళుతున్న ప్రైవేటు బస్సు బోల్తా పడి గాయపడ్డ క్షతగాత్రులను దగ్గరుండి కురబలకోట, వాల్మీకిపురం 108 సిబ్బంది మనోహర్, భావాజాన్, తదితరులు అంబులెన్స్ వాహనాలలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు దగ్గరుండి చేయించారు. పలువురు గాయపడగా సకాలంలో సహాయక చర్యలు, వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పిందని స్థానిక ప్రజలు, బాధిత ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. సహాయక చర్యలో పాల్గొన్న డి.ఎస్.పి, సీఐ లు, సిబ్బంది బోల్తాబడిన బస్సును జెసిబి సాయంతో యథాస్థితికి చేర్చిన పోలీసులు దొంగలు లగేజీలు చోరీలకు పాల్పడకుండా బాధితులకు లగేజీలను అప్పగించి సహాయక చర్యలో పాల్గొన్నారు

## షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం



పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 16:** పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు . అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కలు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో సజావుగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుద్య పరీక్షలు ( పీఎంటి, పి ఈ టి).

-జిల్లా ఎస్పీ పి.జగదీష్.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 16:** అనంతపురంలోని నీలం సంజీవరెడ్డి మైదానంలో గురువారం ఉదయం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుద్య పరీక్షలు ( పీఎంటి , పి ఈ టి) ప్రారంభమయ్యాయి.జిల్లా ఎస్పీ పి.జగదీష్, దగ్గరుండి సిసికెమేరాల పర్యవేక్షణలో దేహదారుఢ్య పరీక్షలు పారదర్శకంగా కొనసాగేలా చర్యలు



చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ ( ఏపీ ఎస్ ఎల్ పి ఆర్ బి ) నియమ నిబంధనలకు అనుగుణంగా... సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా దేహదారుఢ్య పరీక్షల నిర్వహణ చేపట్టారు.ఎత్తు, ఛాతి కొలతలు అనంతరం 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు



మరియు లాంగ్ జంప్ పరీక్షలలో పాల్గొన్న పురుషుల అభ్యర్థులు ఉద్యోగాలు ప్రతిభ ఆధారంగా మాత్రమే వస్తాయని ... ఎట్టి పరిస్థితుల్లోను దళారులను ఆశ్రయించి మోసపోవద్దని అభ్యర్థులకు తెలియజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్. ఈనెల 8,9,10 తేదీలలో జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షలు ఈనెల 17,18 మరియు 20 తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు. అప్పీలు అభ్యర్థులు ఈనెల 21 న హాజరు కావాలన్నారు.

## కొత్త మీటర్లు వద్దు పాత మీటర్లే ముద్దు సిపిఐ పార్టీ ...



కనేకల్ **(కదిలించే వార్త) జనవరి 16:** కనేకల్ పట్టణం నందు సిపిఐ ఆధ్వర్యంలో ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరునువ్యతిరేకిస్తూ, ఎం గౌస్ పీర్ మాట్లాడుతూ భారతదేశంలో నరేంద్ర మోడీ తెచ్చిన 150 కోట్ల పేద ప్రజలపై కొత్త విద్యుత్ స్మార్ట్ మీటర్ల తెరపైకి తెచ్చి సామాన్యమైన పేద ప్రజలతో స్మార్ట్ మీటర్లతో నిలుదోపిడి చేసి ఆదాని అంబానీ కి కట్టి పెట్టడానికి శ్రీకారం సిద్ధం చేశారు ,ఈ స్మార్ట్ మీటర్ల నుండి ప్రతి పేదవానికి అత్యంత భారం ఎందుకంటే పాత మీటర్ల నుండి ప్రతి ఒక్కరూ విద్యుత్ ఎంత వాడుకుంటే అంతా బిల్లు చెల్లించేవారు ,కానీ పాత మీటర్లతో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి లాభాలు రావడం లేనందున అధాని కంపెనీ తో చీకటి ఒప్పందంతో అన్ని రాష్ట్రాల్లో పాత మీటర్లు తీసేసి స్మార్ట్ మీటర్లు బిగించాలని అదానికంపెనీతో ఒప్పందం చేసుకున్నారు ,పాత మీటర్ల నుండి ఎంత వాడుకుంటే అంత బిల్లు కట్టేవారు, ఇప్పుడు రాబోయే రోజుల్లో అలాంటి సౌకర్యం ఉండదు, ఎందుకంటే పాత మీటర్లు స్థానంలో కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రతి ఇంటి యజమాని విద్యుత్ కావాలంటే ముందుగానే మన సెల్ ఫోన్ కి రీఛార్జ్ ఏ విధంగా చేసుకుంటామో అదేవిధంగా మన ఇంటికి విద్యుత్తు కావాలంటే స్మార్ట్ మీటర్లకు అలా రీఛార్జ్ చేసుకుంటే తప్ప మన ఇంటికి విద్యుత్ సరఫరా రాదు, దీనివల్ల ప్రతి పేదవానికి అత్యంత భారం పడుతూ ప్రతి పేదవానికి నడ్డి విరిచే ఇలాంటి ప్రయత్నాని మోడీ ఒప్పందాలు చేసుకుంటున్నారు, ఈ ఒప్పందానికి తీవ్రంగా కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకిస్తున్నాం మీరు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తు ఇలాంటి చీకటి ఒప్పందాన్ని 150 కోట్ల మంది కొత్త మీటర్లు వద్దు పాత మీటర్లే ముద్దు, అని అందరూ ఒకే మాట ఒకే గళం ద్వారా వ్యతిరేకించాలని వారు తెచ్చిన స్మార్ట్ మీటరు ఉపసంహరించుకోకపోతే అన్ని పార్టీలని కలుపుకొని అన్ని ప్రజా సంఘాలన్నీ తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన స్మార్ట్ మీటర్లు బిగించే స్కీముని రద్దు చేసేంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరిస్తు, ఈ కార్యక్రమానికి పాల్గొన్న వంటి వారు కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, కనేకల్ మండలం సహాయ కార్యదర్శి ఎస్ బషీర్ అహ్మద్ ,పట్టణ సహకార దర్శి అనుమేష్ ,పట్టణ ఇంచార్జ్ జిఎం భాష ,మైనార్టీ పట్టణ కార్యదర్శి పి, హసేన్ మల్లం, శాఖ కార్యదర్శి చందా హుస్సేన్ ,వి తిప్పేస్వామి పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది,

# అనంత మిత్ర భూముల రిసర్వే సమస్యల, ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన.

-సచివాలయాలలోని మీ సేవలను ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలి.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్.



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 16:** అనంతపురం రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని భూముల రిసర్వే సమస్యల అంశంపై సర్వే శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగు చేస్తున్న రైతులు ,భూమి పొందినటువంటి రైతులు అందరూ మీ సచివాలయ పరిధిలో వివిధ సేవలు ప్రభుత్వం అందుబాటులో పెట్టారని, మీకు ఏ విధమైన సమస్యలున్న సచివాలయాల్లోని మీసేవ ద్వారా అప్లై చేసుకోనీ తద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మండలం. యనమకూరు గ్రామం చెందిన నారాయణస్వామి 47 బి సర్వేనెంబర్ కు చెందిన 2.87 సెంట్ల భూమి 1962 నుండి మా తండ్రిగారు ఆధీనంలో ఉండేదని 1995 లో ఉపాధి కోసం బెంగళూరు ప్రాంతాలకు వెళ్లడం జరిగిందని 2014 లో మా భూమిని వేరొకరి పేరు పైన పాస్ బుక్కు చేపించుకోవడం జరిగిందని ఈ విషయం కలెక్టర్ ఆఫీసు నందు గతంలో చాలాసార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని ఇంతవరకు స్పందించలేదని తెలిపారు. డి ఫామ్ పట్టా గతంలో జరిగిన గ్రామ గొడవల్లో పోయిందని, దీనిపై బ్యాంకు నుండి రుణం తీసుకోవడం జరిగిందని రుణం కు సంబంధించిన డాక్యుమెంట్స్ తమ వద్ద ఉన్నాయని దీనికి సరైన పరిష్కారం ఇచ్చే విధంగా చూడాలని కలెక్టర్ గారిని కోరారు. దీనికి సంబంధించి కలెక్టర్ స్పందిస్తూ మీ దగ్గర పట్టా లేని కారణంగా అధికారులు దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేక పోయారని దీనికి సంబంధించి మీ దగ్గర ఉన్నటువంటి ఆధారాలను తీసుకొని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సందర్భంగా కలెక్టర్ ప్రతి రైతు కూడా భూములకు సంబంధించిన పత్రాలను భద్రపరు చుకునే విధంగా ఉండాలని , కుటుంబ సభ్యులలో మఖమైన వ్యక్తుల ద్వారా భద్రపరచుకునే విధంగా కూడా చూడాలని తెలిపారు. కమ్మదూరు మండలం మల్లెనీ పల్లె నుండి రామాంజనేయులు తమ భూమిని నాగన్న, హనుమంతప్ప ఎకరా భూమిని ఆక్రమించారని మాకు న్యాయం చేసే విధంగా చూడాలని అలాగే పొలం కు వెళ్ళుటకు దారి లేక ఇబ్బంది పడుతున్నామని కూడా పరిష్కరించే విధంగా చూడాలని కలెక్టర్ గారిని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ మీరు తెలియజేసిన విషయాన్ని ఫోన్ నెంబర్ నమోదు చేయడం జరిగిందని దీనిపై వెంటనే తహసిల్దార్ , ఆర్డీవోలకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం మీ భూమిని ఇప్పించేందుకు కృషి చేస్తామని అలాగే రోడ్డుకు సంబంధించిన విషయాన్ని కూడా తాసిల్దార్ పరిశీలించి నాకు చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్ట తెలిపారు. తాడిపత్రి మండలం నుండి యానాసి రెడ్డి మాట్లాడుతూ దో మ్మల పూడి రెవెన్యూ గ్రామంలో భూమి ఉందని రీ సర్వే నందు 25 సెంట్లు వరకు భూమి తగ్గిందని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మండల్ సర్వేయర్ కానీ తహసిల్దార్ కానీ ఒక దరఖాస్తు చేసుకోవాలని తద్వారా వారు మరల రీ సర్వే చేపట్టడం జరుగుతుందని అలాగే మీ దగ్గర పత్రాలలో ఉన్నటువంటి లెక్కల ప్రకారం మనం అనుభవిస్తున్న భూమిని మీకు ఈ సర్వే ద్వారా చూపెట్టడం జరుగుతుందని తెలిపారు. కావున మీరు రీ సర్వే కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ సర్వే ముఖ్య ఉద్దేశం బ్రిటిష్ వారి కాలంలో దాదాపు 100 సంవత్సరాల క్రితం 1910 నుండి 1925 దాకా చేపట్టిన ప్రక్రియ అని వారు తయారు చేసిన దాఖలాలు గీసిన బొమ్మలు అని, ఇప్పుడు వాటి కి రీ సర్వే ద్వారా ప్రభుత్వం, రైతుల కు సంబంధించిన సరిహద్దులను సరిదిద్దుకొని దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని తెలిపారు. బుక్కరాయసముద్రం మండలం సిద్ధ రామాపురం చెందిన బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వెటర్నరీ ఫామ్ కొరకు రైతుల దగ్గర నుండి 76 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని , దానికి ప్రత్యామ్నాయంగా మొత్తం భూమిని మాకు కేటాయించిందని 65 సంవత్సరాలుగా భూమిని అనుభవిస్తున్నామని దీనికి సంబంధించి ఎటువంటి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వలేదని దీనికి పరిష్కారం మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. దీనికి సమాధానం గా మీరు మీ సేవ ద్వారా పట్టా పాస్ బుక్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని మీరు దరఖాస్తు చేసుకున్న అర్జీని సంబంధిత తాసిల్దార్ కార్యాలయానికి వెళ్తుందని వారు నీకు పట్టాదార్ పాస్ బుక్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సందర్భంగా జిల్లాలోని రైతులందరికీ సచివాలయాల్లో వివిధ రకాల సేవలు ఉన్నాయని నమోదు చేసుకున్న దరఖాస్తుకు సంబంధించి రసీదు ఇవ్వడం జరుగుతుందని ఆ రసీదును మీ వద్ద ఉంచుకొని మీరు పెట్టిన అర్జీకి ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చని అన్నారు. కావున జిల్లాలోని ప్రతి ఒక రైతు సచివాలయాలలోని మీ సేవ ద్వారా వివిధ రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని నిన్ను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల రైతుల, ప్రజల నుండి 12 ఫోన్ కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చూడాలని ఏ రైతు భూ సమస్యలతో ఇబ్బంది పడకుండా అధికారులంతా కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సర్వే, రెవెన్యూ శాఖ అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి రూప్ల నాయక్, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, డైరెక్టర్ ఆకాశవాణి అనంతపురం నాగేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను చిత్తశుద్ధితో నిర్వహించాలి.

-జిల్లాలో ఈనెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల యాక్టివిటీలు చేపట్టాలి.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.



అనంతపురం,**(కదిలించే వార్త) జనవరి 16:** జిల్లాలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు - 2025 పోస్టర్లను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.-ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు చాలా ముఖ్యమైనవన్నారు. ప్రమాదాల వల్ల ఒక ప్రాణాన్ని పోగొట్టుకున్నా తిరిగిరాని పరిస్థితి ఉందని, ఇతరుల పొరపాటు వల్ల ప్రాణాలు కోల్పోవచ్చని, దేశంలో జనాభా ఎక్కువ అని, ఉన్న మౌలిక సదుపాయాల్లోనే ఎలా భద్రతగా ఉండవచ్చు అనేదానిపై అందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రహదారి భద్రత కార్యక్రమాలు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా చేపట్టాలన్నారు. జిల్లాలో జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల యాక్టివిటీలు చేపట్టాలన్నారు. ఈనెల 17వ తేదీన రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్స్, రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందిలతో వాలంటీర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో నడిపే వాహనాలను స్పీడ్ గన్ తో గుర్తించడం, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర యాక్టివిటీలను చేపట్టాలన్నారు. ఈనెల 22 నుంచి 23వ తేదీ వరకు జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం చేసి అక్కడ తగిన భద్రతా చర్యలు చేపట్టడం చేయాలన్నారు. అనంతపురం కార్పొరేషన్ పరిధిలో కూడా బ్లాక్ స్పాట్లలో పరిశీలన చేయాలన్నారు. ఈనెల 24వ తేదీన డ్రైవర్లకు హెల్త్ చెకప్ చేయించడం, 25వ తేదీన పలు ఆక్టివిటీలు చేపట్టడం, 26, 27వ తేదీలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వాకథాన్ లు నిర్వహించడం, 30, 31వ తేదీలలో బైక్ ర్యాలీలు నిర్వహించడం లాంటి యాక్టివిటీలు చేపట్టాలన్నారు. ఇలా వచ్చే నెల 15వ తేదీ వరకు రహదారి భద్రత మాసోత్సవాలలో పలు యాక్టివిటీలను నిర్వహించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. -ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, అడిషనల్ ఎస్పీ డివి.రమణమూర్తి, డిటిసి వీర్రాజు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్రావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్.హెచ్.ఏ.ఐ పిడి తరుణ్ కుమార్, ఆర్డీవోలు లక్ష్మీనారాయణ, రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, సునీత, రాజగోపాల్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కేఎల్ఎన్ ప్రసాద్, శ్రీనివాసులు, రఘునాథ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కోడిపందే లపై దాడులు నిర్వహించిన ఎస్ఐ మధుసూదన్ రావు



లింగాల **(కదిలించే వార్త) జనవరి 16:**లింగాల మండలంలోని అంబకపల్లి నూతికోన ఘాటు వద్ద లింగాల ఎస్ఐ మధుసూదన్ రావు వారి సిబ్బంది కలిసి కోడి పందేలు ఆడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించి 8 మంది పట్టుకున్నట్టు, వారి వద్ద నుండి 9 కోళ్లు 8730 /-రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు వీరు నలిపి రెడ్డి పల్లె గ్రామస్తులు కొంతమంది పులివెందుల వాసులు కొంతమంది వీరిపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. అలాగే లింగాల మండలంలో ఎక్కడైనా కోడి పందాలు ఆడిన, డ్రింకింగ్ డ్రైవింగ్ చేసిన, జూదమాడిన, ఏ గ్రామంలో అయినా బెల్ట్ షాపులు పెట్టి మద్యం అమ్ముతున్న ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

## శ్రీస్వామి వారి హుండీల లెక్కింపు 17.01.2025




కదిరి పట్టణం, **(కదిలించే వార్త) జనవరి 16:** ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశియున్నశ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము, శ్రీ సత్యసాయి జిల్లా., ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం: 08494 - 221066, 221366 శ్రీస్వామి వారి హుండీల లెక్కింపు 17.01.2025 వతేదిన జరుగును శ్రీ సత్యసాయి జిల్లా, కదిరి పట్టణములో వెలశియున్న శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి హుండిల లెక్కింపు కార్యక్రమము 17.01.2025 వతేది శుక్రవారము ఉదయము 6.00 గంటల నుండి ప్రారంభమగను. సదరు హుండీల లెక్కింపు కార్యక్రమమునకు హాజరగు దేవస్థానము సిబ్బంది అందరు వ్యక్తులు ప్రభుత్వ నిభందనల ప్రకారము పురుషులు పంచె, కండువాతో రావలెను, ఎవ్వరు వారి స్వంత నగదు తీసుకొని హుండి లెక్కింపు ప్రాంతములోనికి హజరు కాకుడదు, బంగారు మరియు సెల్ ఫోన్స్ ఇతర విలువైన వస్తువులు తీసుకొని రాకూడదని తెలపడమైనది. దేవస్థానము సిబ్బంది అందరు సదరు హుండి లెక్కింపు కార్యక్రమమునకు తప్పక హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల వారి పై క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడును అదేశించడమైనది. ఇట్లు ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి.

## పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు

- : హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు

- : అనంతపురం అనిల్ కుమార్ ని అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 16:** పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేసి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం అనిల్ కుమార్ పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేయగా, యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు కాగా, అందుకు సంబంధించిన సర్టిఫికెట్ ను అందించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న లను అనంతపురం అనిల్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పక్షులను రక్షించడానికి మానవ నిర్మిత గూళ్ళ చేయడం గొప్పదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేశామన్నారు. ఈ విషయమై యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ కు గత ఏడాది సెప్టెంబర్ లో దరఖాస్తు చేయగా, ఆ సంస్థ ప్రతినిధులు ఇక్కడికి వచ్చి పరిశీలన చేసి డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ క్రాస్ చెక్ చేసుకుని రికార్డ్స్ నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ ను సంస్థ తాజాగా అందించడం జరిగిందని, జిల్లా కలెక్టర్ ని కలిసి ఈ విషయం తెలియజేయడం జరగగా జిల్లా కలెక్టర్ అభినందించారని, ఇందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎక్కడా లేని విధంగా సహజ కొబ్బరి కాయతో 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళను ఏర్పాటు చేయడం జరగగా, అందులో 2.50 లక్షల పిచ్చుకలు జన్మించాయని తెలిపారు. అలాగే ప్రతి ఇంటా ఓ చెట్టు, ప్రతి ఇంటిపై మన జెండా అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి .

## కాంట్రాక్టర్లు సీడీ పనులు ప్రారంభించాలి.



పుట్టపర్తి, **(కదిలించే వార్త) జనవరి 16:** కాంట్రాక్టర్లు సీడీ పనులు ప్రారంభించాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారంకలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ పీడీ , రైల్వేలు మరియు , అటవీ శాఖ, చిన్న నీటిపారుదల, భూ సేకరణ, పలు అంశాలపై సమీక్షించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 716:అనుబంధాలు మరియు పెండింగ్ సమస్యలను ఒక వారంలోపు పరిష్కరించాలి. భూ సమస్యపై ఎలాంటి సందేహాలు ఉన్న జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని పోయి కొన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మార్వోలను ఆదేశించారు. చాగలేరు గ్రామ పౌరులతో మాట్లాడి భూగర్భ మార్గాన్ని క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్యాకేజీ 2,2.7 కి.మీ అటవీ భూమి పనుల పురోగతి అవసరం మరియు క్లియర్ చేయవలసిన మొత్తాన్ని స్కేనరైజ్ చేస్తుంది. కి ఒక లేఖ రాయండి, ఎవరికి చెల్లించాలో స్కేనరైజ్ మొత్తాన్ని స్పష్టత తీసుకొని ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు ప్యాకేజీ3:వచ్చే వారం మొత్తం టవర్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలి.

ముదిగుబ్బ తహశీల్దార్ లైన్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ముందుగా ధరలను నిర్ణయించి జాబితాను సమర్పించాలి.

లైన్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలి.

342:ప్యాకేజీ 1, ప్యాకేజ్ 2

సమీక్షించారు సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు జారీ జేశారు. ఈ సమావేశంలో పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, అశోక్ రెడ్డి డి ఈ గిడ్డయ్య, నేషనల్ హైవే మేనేజర్ ముత్యాలరావు, ఏపీ మైన్స్ అధికారి పెద్దిరెడ్డి, భూసేకరణ విభాగం అధికారులు , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 50 లక్షల రూపాయల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



పెడగొండ **(కదిలించే వార్త) జనవరి 16:** పెనుకొండ నియోజకవర్గం,రొద్దం మండలం, కేంద్రంలో 50 లక్షల రూపాయల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు భవనం నిర్మాణానికై కూటమి నాయకులతో కలసి భూమిపూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ

# దళితులపై తక్కువ చూపు చూస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన సాకే గోవింద్





అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 16:** ఈరన్నపల్లి గ్రామ వాసేన సుధాకర్ నాగరత్నమ్మ కుమారుడు అజయ్ 7 సంవత్సరాలు వయసుగల సినిమా థియేటర్ దగ్గర చాలా జనాలు ఉన్నందు వలన కొద్దిగా దూరంలో మూసి ఉన్న షాపు దగ్గర పిల్లవాడు పాస్ పోసినాడని చిన్నపిల్లల పైన అది వాళ్ళ తల్లిదండ్రుల పైన దూద్ భాషా కుటుంబ సభ్యులు అంతా కలిసి ముకుమ్మడిగా దాడి వీటి పైన పామిడి పోలీసు వారికి సంప్రదించగా చర్యలు తీసుకోవడం లేదు బహిరంగంగా భార్యని భర్తని కొడుతుండగా చూస్తూ ఉన్నారే గాని ఏ ఒక్కరు కూడా స్పందించలేదు దీనిపైన ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడమైనది కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాముదూర్ సుధీర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్టర్ లు, వ్యక్తిగత, కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 16:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు, వ్యక్తిగత, కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎంజిఎన్ఆర్ఈజిఎ, పంచాయతీ సెక్టార్ పై సంబంధిత శాఖల అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లకు సంబంధించి పాఠశాలలు, సచివాలయాల భవనాలు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో పాఠశాలల్లో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని, తరువాత సచివాలయాల భవనాలు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలలో చేపట్టాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్స్ కు సంబంధించి ప్రతి మండలానికి వారానికి 25 చొప్పున, కమ్యూనిటీ సోక్ పిట్స్ ప్రతి మండలానికి వారానికి ఒకటి చొప్పున పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పనిచేయని ఎస్డబ్ల్యూపిసి షెడ్లను పనిచేసేలా చూడాలని, గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులు కష్టపడి పని చేయాలని, వారి పరిధిలో జరుగుతున్న పనుల్లో పురోగతి తీసుకురావాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన మానిటర్ చేసి పరిష్కరించాలన్నారు. సచివాలయ సిబ్బంది స్థానిక పంచాయతీ, మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశాలకు హాజరు కావాలన్నారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఎంపిడిఓలు, ఏపీఓలు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# 18న ఆంధ్రప్రదేశ్ పర్యటనకు అమిత్ షా

అమరావతి: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శనివారం (18వ తేదీ) ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నారు. కృష్ణా జిల్లా సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణాలను కేంద్ర హెూం మంత్రి ప్రారంభించనున్నారు. శనివారం రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరానికి వస్తారు. ఆ రోజు రాత్రి ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో అమిత్ షాకు విందు ఏర్పాటు చేశారు. అనంతరం విజయవాడలోని హెూటల్లో బస చేస్తారు. 19న ఉదయం ఎన్ఐడీఎం కేంద్రం, ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ను ఆయన ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత తదితరులు పాల్గొంటారు. ప్రారంభోత్సవం తర్వాత అమిత్ షా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ వార్త కూడా చదవండి: కనుమ రోజు ప్రయాణాలు చేయకూడదు.. ఎందుకంటే.. విజయవాడ సమీపంలోని కొండపావులూరులో నిర్మించిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్తో పాటు పదో బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ క్యాంపులను అమిత్ షా ప్రారంభిస్తారు. ఇవి కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ పరిధిలోనివి కావడంతో ఆయన ప్రత్యేకంగా వస్తున్నారు. ఈ పర్యటన రాజకీయంగా కూడా ఆసక్తి రేపుతోంది. అమిత్ షా పర్యటన కోసం ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. సాధారణంగా రాజకీయాలను అమిత్ షానే పట్టించుకుంటుంటారు. పాలన పరంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీజీగా ఉంటారు. అయితే అంతిమ నిర్ణయం తీసుకునేది ప్రధాని మోదీనే. పనులన్నీ చక్కబెట్టేది అమిత్ షా. ఏపీ పర్యటనలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఈ ముగ్గురి మధ్య రాజకీయ చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పాలన చేపట్టి ఏడు నెలలు గడుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పరిస్థితులను చక్కదిద్దుతూ ముందుకు సాగుతున్నారు.

# అదే నా గోల్.. నిరంతరం పనిచేస్తా



అమరావతి, జనవరి 16: పండుగల సంస్కృతిని కాపాడటమే అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ జీఎస్డీపీ ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమెట్ 2024-25పై సీఎం మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు సరిహద్దుల్లో ఉండటంతో రాయలసీమలో జల్లికట్టు ఉండేదని.. గ్రామాలకు ఈ సారి 10 లక్షల మంది వచ్చారని తెలిపారు. తమ మూలాలను గుర్తు పెట్టుకోవడం మంచి అలవాటన్నారు. తెలుగువారు గ్లోబల్గా ఎదుగుతున్నారన్నారు. గతంలో సంక్రాంతికి ఇప్పటి సంక్రాంతికి రాష్ట్రంలో రోడ్లలో తేడా స్పష్టంగా కనిపించిందన్నారు. అందరినీ ఫ్రీ వదిలివేశాం... వాళ్ళు కూడా ఆనందంగా ఉన్నారని సీఎం అన్నారు.

### మనసా వాచా నమ్మాను...

ఏపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. రాష్ట్రానికి రావాలంటే భయపడ్డారన్నారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని... ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు.

### కొత్త ఏడాదిలో ఇస్రో సరికొత్త రికార్డ్..

### అప్పుడు ఎగతాళి చేశారు.. కానీ ఇప్పుడు

హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్ధాంతమన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ స్కై పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గోల్డెన్ క్వార్డలైటర్లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు.

### జీఎస్డీపీ ముఖ్యం..

"నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ - 4 అనేది ఒక గేమ్ చేంజర్గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు" అని ముఖ్యమంత్రి అన్నారు.


### మా లక్ష్యమదే...

ఫ్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ సాధనే లక్ష్యమన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు.

### గతేడాది కంటే...

"టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కీలక సూచన



సంక్రాంతి సందడి ముగిసింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో స్వస్థలాలకు వెళ్లిన వారు.. మళ్లీ తిరుగు ముఖం పట్టారు. అలాంటి వేళ.. తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణం ఎలా ఉండనుంది. ప్రయాణాలకు అనుకూలమా? కాదా అంటే.. అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం తొలగిపోయింది. అయితే అల్పపీడన ద్రోణి ప్రభావంతో కూడిన వాతావరణం నెలకొంది. దీని వల్ల తమిళనాడు, పుదుచ్చేరిలో మరికొద్ది రోజుల్లో.. అంటే.. జనవరి 18, 19 తేదీల్లో అక్కడక్కడా.. భారీ వర్షాలు, చాలా పద్రేశాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతారణ విభాగం గురువారం వెల్లడించింది. అరేబియా సముద్రంలో అల్పపీడనం తొలగిపోయింది. కానీ ద్రోణి తరహా వాతావరణం ఉంది. దాని వల్ల తమిళనాడు, పుదుచ్చేరిలో జనవరి 18, 19 తేదీల్లో అక్కడక్కడా భారీ వర్షాలు, చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక తెలుగు రాష్ట్రాలకు మాత్రం ప్రస్తుతం ఎలాంటి వాతావారణ హెచ్చరికలు జారీ చెయ్యలేదు. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. అలాగే గాలి కదలిక అధికంగా ఉంటుంది. వర్షాలు మాత్రం ఎక్కడా పడే అవకాశాలు లేవు. కానీ రాత్రి వేళ మాత్రం ఆంధ్రప్రదేశ్లో చలి పెరుగుతోందని వివరించింది. అలాగే గాలి వేగం చూస్తే.. బంగాళాఖాతంలో గంటకు 30 కిలోమీటర్లు.. ఏపీలో గంటకు 15 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. అలాగే తెలంగాణలో మాత్రం గంటకు 11 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వివరించింది.

### మళ్లీ అగ్ని ప్రమాదం.. రూ. కోటి విలువైన పత్తి దగ్ధం

పగటి వేళ ఉష్ణోగ్రతలు.. తెలంగాణలో 27 డిగ్రీల సెల్సియస్ ఉండనుండగా.. ఆంధ్రప్రదేశ్లో మాత్రం 29 డిగ్రీల సెల్సియస్గా ఉండనుంది. రాత్రి వేళ తెలంగాణలో 18 డిగ్రీలు, ఏపీలో 21 డిగ్రీల సెల్సియస్గా ఉంటుందని పేర్కొంది. అదే విధంగా తేమ మాత్రం పగటి వేళ.. తెలంగాణలో 50 శాతం ఉంటే.. ఏపీలో 60 శాతంగా ఉంటుందంది. రాత్రివేళ తెలంగాణలో 94 శాతం ఉంటే.. ఏపీలో 95 శాతం ఉంటుందని వివరించింది. అయితే రెండు రాష్ట్రాల్లో రాత్రి వేళ మంచు ఎక్కువగా కురుస్తుందంది. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం బాగానే ఉంటుంది. పండగ వేళ.. ఊర్లకు వెళ్లి తిరిగి హైదరాబాద్ వచ్చే వారికి ప్రయాణం మాత్రం ఆహ్లాదకరంగా ఉండనుంది.


# అదే నా గోల్.. నిరంతరం పనిచేస్తా

అమరావతి, జనవరి 16: పండుగల సంస్కృతిని కాపాడటమే అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ జీఎస్డీపీ ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమెట్ 2024-25పై సీఎం మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు సరిహద్దుల్లో ఉండటంతో రాయలసీమలో జల్లికట్టు ఉండేదని.. గ్రామాలకు ఈ సారి 10 లక్షల మంది వచ్చారని తెలిపారు. తమ మూలాలను గుర్తు పెట్టుకోవడం మంచి అలవాటన్నారు. తెలుగువారు గ్లోబల్గా ఎదుగుతున్నారన్నారు. గతంలో సంక్రాంతికి ఇప్పటి సంక్రాంతికి రాష్ట్రంలో రోడ్లలో తేడా స్పష్టంగా కనిపించిందన్నారు. అందరినీ ఫ్రీ వదిలివేశాం... వాళ్ళు కూడా ఆనందంగా ఉన్నారని సీఎం అన్నారు.

### మనసా వాచా నమ్మాను...

ఏపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. రాష్ట్రానికి రావాలంటే భయపడ్డారన్నారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని... ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు.

### కొత్త ఏడాదిలో ఇస్రో సరికొత్త రికార్డ్..

### అప్పుడు ఎగతాళి చేశారు.. కానీ ఇప్పుడు

హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్ధాంతమన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ స్కై పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గోల్డెన్ క్వార్డలైటర్లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు.

### జీఎస్డీపీ ముఖ్యం..


"నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ - 4 అనేది ఒక గేమ్ చేంజర్గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

### మా లక్ష్యమదే...

ఫ్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ సాధనే లక్ష్యమన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు.

### గతేడాది కంటే...

"టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# కాకినాడ జిల్లా వేట్లపాలెంలో దారుణం



సామర్లకోట,: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో దారుణం జరిగింది. ఇంటి నిర్మాణం విషయమై రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వర్గానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కత్తిపోట్లకు గురై దుర్మరణం చెందారు. మరో ఏడుగురు తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. సామర్లకోటలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుకగల దళిత చెరువు అనే ప్రాంతంలో కార్ధాల పండు అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడు. అయితే తమ స్థలంలో కొంత ఆక్రమించి నిర్మాణం చేపట్టారంటూ బచ్చల వర్గీయులు పంచాయతీకి, గ్రామ పెద్దలకు ఫిర్యాదు చేశారు. 3నెలలుగా ఈ వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నిర్మాణంలో భాగంగా శ్లాబ్ వేస్తుండగా కార్ధాల వర్గీయులపై బచ్చల కుటుంబీకులు ఒక్కసారిగా కత్తులు, గొడ్డళ్లతో దాడి చేశారు. వీరిలో కార్ధాల ప్రకాశరావు(55) తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరో ఐదుగురిని సామర్లకోట ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అక్కడ కార్ధాల చంద్రరావు(60) మృతి చెందాడు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించిన కార్ధాల ఏసుబాబు(45) కూడా మృతి చెందాడు. కార్ధాల పండు, కార్ధాల దావీదు, కార్ధాల బాబీతోపాటు మరో నలుగురు తీవ్ర గాయాలతో కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలాన్ని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, సామర్లకోట సీఐ శ్రీకృష్ణభగవాన్ సందర్శించారు. సామర్లకోట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంపీలు కేశినేని శివనాథ్, బాలశౌరిలకు కీలక పదవి



అమరావతి: ఎంపీలు కేశినేని శివనాథ్, బాలశౌరిలకు కీలక పదవి వరించింది. మంగళగిరి ఎయిమ్స్ పాలకమండలి సభ్యులుగా ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్నికయ్యారు. లోక్‌సభ కోటా నుంచి మంగళగిరి ఎయిమ్స్ పాలకమండలి సభ్యులుగా ఎంపీలు కేశినేని శివనాథ్, బాలశౌరి ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక ఎకగ్రీవంగా జరిగింది. అధికారికంగా లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ నుంచి పాలకమండలిలో ప్రాతినిధ్యం వహించడానికి ఉన్న రెండు స్థానాలకు వీరిద్దరితో పాటు బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, తెలుగుదేశం ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు, వైసీపీ ఎంపీ గురుమూర్తి నామినేషన్లు వేశారు. అయితే శుక్రవారం ఈ ముగ్గురూ ఉపసహరించుకోవడంతో కేశినేని శివనాథ్, బాలశౌరిల ఎన్నికల ఏకగ్రీవం అయింది. లోక్‌సభ కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. దీనికంటే ముందు నిజామాబాద్ ఎంపీ ధర్మపూరి అరవింద్, అనకాపల్లి వైసీపీ ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి ఉన్నారు. ఇప్పుడు 17వ లోక్ సభ పదవీకాలం ముగిసి 18వ లోక్‌సభ ఏర్పడిన నేపథ్యంలో ఆ రెండు స్థానాకు మళ్లీ ఎన్నిక నిర్వహించారు. పచ్చని కొండల నడుమ ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో... గుంటూరు, విజయవాడ నగరాల మధ్యలో మంగళగిరి ఎయిమ్స్ ఏర్పాటైంది. పది రూపాయలకే ఉత్తమ వైద్యసేవలు అందిస్తారనే పేరుంది. బాగా ప్రచారం జరగడంతో సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఇక్కడికి రోగులు వస్తున్నారు. ఆస్పత్రి నిత్యం కిటకిటలాడుతోంది. మంగళగిరి ఎయిమ్స్‌లో 2019లోవైద్యసేవలు ప్రారంభించారు. అప్పుడు 300-400 మంది రోగులు వచ్చేవారు. ఇప్పుడు రోజుకు 3 వేలమంది వరకు ఓపీకి వస్తున్నారు. మంగళగిరి ఎయిమ్స్‌ను దేశంలో టాప్-3 స్థానంలో ఉంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.1,618 కోట్ల కేంద్ర నిధులతో ఎయిమ్స్ ఏర్పాటు చేశారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక సమస్యలతో ఎయిమ్స్ సతమతం అయింది.

# సరికొత్త రికార్డు సృష్టించిన టీడీపీ పార్టీ.. ఏకంగా..




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పెద్దఎత్తున సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, టీడీపీ పార్టీపై ప్రజల్లో అభిమానం పెరిగిపోయింది. ఈ మేరకు అక్టోబర్ 26 నుంచి చేపట్టిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డులు నమోదు చేసింది. టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారి సంఖ్య ఏకంగా 73 లక్షలకు చేరింది. సరికొత్త రికార్డుతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నిండిపోయింది. రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలిచాయి. 73 లక్షల మందిలో 85 వేల మంది తెలంగాణ ప్రజలు సభ్యత్వం పొందారు. అయితే ఈ కార్యక్రమంపై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం నాడు సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సభ్యత్వ నమోదుపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కష్టపడి పని చేసిన నేతలను ముఖ్యమంత్రి అభినందించారు. కేడర్ పనితీరుపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు టీడీపీ నేతలతో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రతి నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యత్వం తీసుకునేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని చెప్పారు. సభ్యత్వ నమోదుతో బలమైన టీడీపీ ఆర్మీని తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు వారిని ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా కార్యకర్తలను ఆర్థికంగా పరిపుష్టి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అలా చేయడం ద్వారా భవిష్యత్తులో వారు పార్టీకి బలమైన కార్యకర్తలుగా మారుతాయని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.మరోవైపు ప్రజలకు, పార్టీకి సేవ చేయకుండా ఏళ్లపాటు పార్టీలో కొనసాగుతున్న వారిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. అలాంటి నేతలు పదవులు కావాలని అడగడం ఏమాత్రం సరికాదని సీఎం చంద్రబాబు అన్నారు. కష్టపడందే ఏదీ రాదనే విషయం ప్రతీ ఒక్కరూ గ్రహించాలని పార్టీ సూచించారు. కొందరు ఎమ్మెల్యే అయిపోయామనో, పదవులు వచ్చేశాయనో పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రైనా, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు ఏది వచ్చినా అది కేవలం పార్టీ వల్ల మాత్రమే వచ్చాయనే విషయాన్ని నేతలు దృష్టిలో పెట్టుకోవాలని స్పష్టం చేశారు.

# సంక్రాంతి తర్వాత పేదలకు సన్న బియ్యం

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



తుర్కపల్లి, : సంక్రాంతి తర్వాత రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలోని సహకారం సంఘం కార్యాలయంలో రూ.32లక్షలతో నిర్మించిన రైతు సేవా భవన సముదాయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్రంలో రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. అంతేగాక రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు సన్నరకాలకు రూ.500 బోనస్ కూడా ఇస్తోందన్నారు. మండలంలో కొన్ని చెరువులకు మోటార్ల ద్వారా గోదావరి జలాలు నింపుతామన్నారు. రైతుల విషయంలో రాజకీయాలు వద్దని, పార్టీలకతీతంగా అందరి సూచనలు, సలహాలతో నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. మండల కేంద్రంలో సొంత నిధులతో రైతు సేవా భవన సముదాయాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. పీఏసీఎస్ కార్యాలయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, ఆలేరు మార్కెట్ చైర్‌పర్సన్ అయినాల చైతన్యమహేందర్‌రెడ్డి, ఎంపీడీవో ఝాన్సీలక్ష్మీబాయి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావతు శంకర్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పిన్నెపురెడ్డి నరేందర్‌రెడ్డి, న్యాయవాది పడాల శ్రీనివాసపటేల్ మాజీ సర్పంచ్‌లు కల్లూరి నర్సింహరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బాల్‌నర్సింహ, మల్లేశ్, రాంరెడ్డి, పోగుల ఆంజనేయులు, బోరెడ్డి హన్మంతరెడ్డి, మేకల బాలకృష్ణ, గుగులోతు భాస్కర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాపం రైతులకు శాపం

వెంటాడుతున్న రీసర్వే కష్టాలు


రుణాల రీషెడ్యూల్‌లో సమస్యలు.. భూముల క్రయవిక్రయాలకు బ్రేక్

ఉమ్మడి కృష్ణా జిల్లాలోనే 54 వేలు

ప్రభుత్వానికీ రూ.వేల కోట్లు నష్టం

ఒకటి కంటే ఎక్కువ సర్వే నంబర్లకు

భూమి విలువ నిర్ధారణలో తేడాలు




పాస్‌పుస్తకాల నిండా జగన్ పెద్ద పెద్ద ఫొటోలు.. సర్వే రాళ్లపైనా ఆయన బొమ్మలు.. ఏదో తన ఆస్తి ఉచితంగా ఇచ్చినట్టు..! రైతుల గురించి ఏమాత్రం ఆలోచించలేదు. ఆర్భాటం కోసం జగన్ ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే రైతులకు ఇప్పుడు శాపంగా మారింది. జగన్ చేసిన నిర్వాకానికి జనం అష్టకష్టాలు పడుతున్నారు. జగన్ ఫొటోల పిచ్చి కాసేపు పక్కన పెడితే.. రీ సర్వే అయినా సరిగా చేయించారా అంటే అదీ లేదు. వివాదాలు పరిష్కరించకపోగా కొత్త సమస్యలు తెచ్చిపెట్టారు. అంతా తప్పుల తడక. రికార్డులను గందరగోళం చేసేశారు. ఫలితంగా ఎంతోమంది రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకోలేని దుస్థితి. అత్యవసరాలకు భూములను అమ్ముకోలేని పరిస్థితి. రాష్ట్రవ్యాప్తంగా 6700 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే చేశారు. రికార్డులు సరిగా లేని కారణంగా ఒక్క ఉమ్మడి కృష్ణా జిల్లాలోనే 54,000 రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. కర్నూలు జిల్లాలోనూ ఇదే పరిస్థితి. అటు రైతులకు సమస్యలు. ఇటు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో ప్రభుత్వ ఖజానాకూ నష్టం. జగన్ సర్కారు చేసిన పాపాలు రైతులకు శాపంగా, కూటమి ప్రభుత్వానికి సంకటంగా మారాయి. నాడు నాలుగు దశల్లో 6,700 రెవెన్యూ గ్రామాల్లో అడ్డగోలుగా, హడావుడిగా చేసిన భూముల రీసర్వే ఎన్నో చిక్కులు తెచ్చిపెట్టింది. రైతులు గతంలో లేని కొత్త సమస్యలు ఎదుర్కొంటుండగా, వాటిని సరిదిద్దడం కూటమి ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. రుణాలు తీసుకోవడానికి, రీ షెడ్యూల్ చేయించుకోవడానికి రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో భూముల క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. భూములు అమ్ముకోవాలని భావించేవారు, ఇప్పటికే విక్రయించినవారు రిజిస్ట్రేషన్లు జరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా రిజిస్ట్రేషన్ల ఆదాయం కూడా భారీగా పడిపోయింది. ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఆపడం, రీసర్వే సమస్యలతో ఆదాయానికి భారీగా గండిపడింది. రీసర్వే జరిగిన గ్రామాల్లో సర్వే నంబర్లకు బదులు ల్యాండ్ పార్సిల్ (ఎల్‌పీ) నంబర్లను కేటాయించిన గత ప్రభుత్వం వాటిని ఆన్‌లైన్‌లో ఉంచింది. ఒక సర్వే నంబరులో పలు సబ్‌డివిజన్లు ఉన్నా చాలాచోట్ల అన్నింటికీ కలిపి ఒకే ఎల్‌పీ నంబరు కేటాయించారు. దాని పరిధిలో ఏ ఒక్కరు తమ భూమిని అమ్ముకోవాలన్నా ఆ నంబరు కింద ఉన్నవారందరి భూమి విస్తీర్ణం చూపిస్తోంది. పాత సర్వే నంబర్లపై రిజిస్ట్రేషన్లు చేయాలంటే వాటిని నిషేధిత జాబితాలో చూపుతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత ఎల్‌పీ నంబరు నమోదు చేస్తే రిజెక్ట్ చేస్తోంది.

### బ్యాంకు రుణాలకు తిప్పలు

రీసర్వే జరిగిన ప్రాంతాల్లో ప్రజలు భూమి తనఖా పెట్టి బ్యాంకుల్లో రుణాలు తీసుకోవాలన్నా సాధ్యం కావట్లేదు. బ్యాంకులో రుణం పొందాలంటే పట్టాదారు పాస్‌బుక్‌తో పాటు 1బీ, అడంగల్ తప్పనిసరి. పాస్‌బుక్ ఉన్నా వెబ్‌ల్యాండ్ నుంచి 1బీ, అడంగల్ రావడం లేదు. రుణాల రీషెడ్యూల్‌లోనూ ఇదే సమస్య ఎదురవుతోంది. రీసర్వే తర్వాత ఒకటి కంటే ఎక్కువ సర్వే నంబర్లకు కలిపి ఒకే ఎల్‌పీ నంబరు కేటాయించడంతో ఇలాంటి కేసుల్లో హద్దులు నిర్ణయించడం అసాధ్యంగా మారింది. మూడు వేర్వేరు విలువలు కలిగిన భూములకు ఒకే ఎల్‌పీ నెంబర్ ఇచ్చారు. వీటికి విలువ కట్టే సమయంలో మూడు విలువలు కాకుండా ఆ భూముల్లో దేనికి ఎక్కువ విలువ ఉంటే దాన్నే నమోదు చేస్తున్నారు. దీనివల్ల తక్కువ విలువ కలిగిన భూములకూ ఎక్కువ విలువ చూపిస్తుండటంతో కొనుగోలుదారులు నష్టపోతున్నారు. ఇలాంటి రిజిస్ట్రేషన్లన్నీ ఇప్పుడు వివాదాస్పదమయ్యాయి. ఎల్‌పీ నంబర్లు కేటాయించిన అన్ని జిల్లాల్లోనూ రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలంటే సబ్‌డివిజన్ చేయించుకొని రమ్మని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటి, రెండు జిల్లాల్లో మాత్రమే కొంతమేర సబ్‌డివిజన్లు జరుగుతున్నాయి. మిగతా జిల్లాల్లో ఈ ప్రక్రియ చాలా మందకొడిగా నడుస్తోంది.

### ఖజానాకు గండి

ఈ ఏడాది భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.14,500 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. కానీ, ఇప్పుడు రూ.10,500 కోట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి నవంబరు వరకు రిజిస్ట్రేషన్ల ఆదాయం దాదాపు రూ.7,000 కోట్లు మాత్రమే వచ్చింది. ఎల్‌పీ నంబర్ల సమస్యకు చెక్ పెట్టాలంటే సీసీఎల్ఏ, సర్వే సెటిల్‌మెంట్లు, రిజిస్ట్రేషన్ల శాఖ సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. పాత సర్వే నంబర్లతో కూడా రిజిస్ట్రేషన్లు చేసేలా నిబంధనలు సవరించేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సిద్ధం చేసిన ప్రతిపాదనలు సీఎం దగ్గర నుంచి సర్వే సెటిల్‌మెంట్ శాఖకు చేరాయి. ఇవి అమలైతే ప్రజలకు సమస్యలు తప్పడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయమూ పెరగనుంది.

# 8 రోజుల్లో 62,732 ఫిర్యాదులు

## రెవెన్యూ సదస్సుల్లో వినతుల వెల్లువ



రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి ఫిర్యాదులు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఈ సదస్సులు ప్రారంభమైన 6వ తేదీ నుంచి 13 వరకు... అంటే 8 రోజుల వ్యవధిలోనే 62,732 వినతులు వచ్చాయి. ఇందులో 32శాతం భూముల కబ్జా, దురాక్రమణ, రికార్డుల తారుమారుకు సంబంధించినవి ఉన్నాయి. మరో 45 శాతం భూముల సర్వేలో జరిగిన పొరపాట్లపై ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ సదస్సుల్లో మొత్తం 2.63 లక్షల మంది పాల్గొన్నారు. గత జగన్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు విన్నపాల రూపంలో వెల్లువెత్తుతున్నాయి. దీంతో రెవెన్యూ శాఖ ఒకింత ఆశ్చర్యానికి, మరోవైపు ఆందోళనకు గురవుతోంది. రెవెన్యూ క్షేత్రస్థాయి యంత్రాంగం చేసిన తప్పులు, రీ సర్వేలో పొరపాట్ల వల్లే భారీగా భూ సమస్యలు తెచ్చిపెట్టాయన్న విషయం ఆ శాఖకు బోధపడింది. కూటమి ప్రభుత్వం రాగానే మదనపల్లె ఫైల్స్ ఉదంతం జరిగింది. అక్కడి నుంచి వరుసగా ప్రభుత్వానికి ప్రజా విన్నపాలు వస్తూనే ఉన్నాయి. టీడీపీ, జనసేన పార్టీ ఆఫీసులు, గ్రామ కార్యదర్శి కార్యాలయం నుంచి 1.74 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 73 శాతం పరిష్కరించినట్లుగా అధికారులు నివేదికలు ఇచ్చారు. ఇందులో రెవెన్యూశాఖ పరిష్కరించాల్సినవే 67 వేలు ఉండగా, ఇందులో 83 శాతం పరిష్కరించినట్లుగా చెప్పింది. పరిష్కరించామని అధికారులు నివేదిస్తున్న అంశాలే మళ్లీ రెవెన్యూ సదస్సుల్లో విన్నపాల రూపంలో ప్రభుత్వానికి చేరుతున్నాయి. అంటే పరిష్కారం అంతా మాయ అన్నమాట. రెవెన్యూ శాఖ ఇప్పుడైనా ప్రజా విన్నపాలు హేతుబద్ధంగా పరిష్కరిస్తుందా? లేక గతంలో మాదిరి మిథ్యగానే మారుస్తుందా? అన్న అనుమానాలు లేకపోలేదు. ప్రజలకు భూములు, ఆస్తులే జీవనాధారం. వాటిపై అధికారులే సమస్యలు సృష్టిస్తే తమ పరిస్థితి ఏమిటని బాధితులు వాపోతున్నారు. గతంలో మాదిరి సీఎంకు తప్పుడు నివేదికలు ఇవ్వకుండా ఇప్పటికైనా పద్ధతిగా పరిష్కరించాలని నిపుణులు కోరుతున్నారు. సమస్యలు పరిష్కారం అయ్యాయో లేవో ఫిర్యాదులు నేరుగా ప్రభుత్వానికి తెలియజేసే విధానం అందుబాటులోకి తీసుకురావాలని సీనియర్ అధికారులు సూచిస్తున్నారు.

### 28 వరకు ప్రజావేదిక షెడ్యూల్

టీడీపీ కేంద్ర కార్యాలయంలో 16 నుంచి 28 వరకు జరిగే ప్రజావేదికలో పాల్గొనే నేతల వివరాలను పార్టీ కార్యాలయం ప్రకటించింది. 16న మాజీ మంత్రులు జవహర్, దేవినేని ఉమా, ఏపీఎల్ఐడీసీ పిల్లి మాణిక్యాలరావు వినతులు స్వీకరిస్తారని వెల్లడించింది. 17న ప్రభుత్వ సలహాదారు షరీఫ్, పొలిట్‌బ్యూరో వర్ల రామయ్య, సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి, 18న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, జీడబ్ల్యూడీసీ చైర్మన్ సురేంద్ర, 19న మండలి చీఫ్ విప్ అనురాధ, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ బాబ్జీ, 20న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి సవిత, ఎస్‌బీ, వోసీడబ్ల్యూఏసీ చైర్మన్ రఘురామరాజు, 21న పల్లా, మంత్రి పార్థసారధి, ఆక్వా అథారిటీ చైర్మన్ వెంకట రమణారెడ్డి, 23న ఎమ్మెల్యే రామారావు, శాప్ చైర్మన్ రవినాయుడు, కుడాచైర్మన్ వెంకటేశ్వర్లు, 24న మంత్రి సంధ్యారాణి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, ఎస్‌వోపీసీఏ చైర్మన్ దేవదత్, 26న మంత్రి జనార్ధన్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో రెడ్డి సుబ్రహ్మణ్యం, ఏపీయూఎఫ్ఐడీసీ చైర్మన్ గోవింద సత్యనారాయణ, 27న పల్లా, మంత్రి నారాయణ, రుడా చైర్మన్ వెంకట రమణచౌదరి, 28న పల్లా, మంత్రి రామనారాయణరెడ్డి, ఎస్టీసీఎఫ్‌సీ చైర్మన్ శ్రీనివాసులు అర్జీలు స్వీకరించనున్నారు.

# మాస్టర్ ప్లాన్-2050

డ్రోన్ కెమెరాను పరిశీలిస్తున్న సర్వే ఆఫ్ ఇండియా సిబ్బంది

అమృత్ 2.0లో భాగంగా జీఐఎస్ ఆధారిత సర్వే

25 ఏళ్లకు అనుగుణంగా 'బృహత్తర ప్రణాళిక'

మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా తాండూరు,

వికారాబాద్ మున్సిపాలిటీల్లో డ్రోన్ సర్వే పూర్తి

డీటీసీపీకి నివేదిక అందజేత



తాండూరు, : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ 2.0లో భాగంగా జీఐఎస్(జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) ఆధారిత మాస్టర్ ప్లాన్ సర్వే పూర్తయ్యింది. ఇందులో భాగంగా డ్రోన్ సర్వేను సర్వే ఆఫ్ ఇండియా, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా బృహత్తర ప్రణాళికతో చేపట్టారు. రాబోయే తరాల అవసరాల నిమిత్తం 'మాస్టర్ ప్లాన్- 2050'కి ఈ డ్రోన్ సర్వేలో గుర్తించిన అంశాల ఆధారంగా ప్రణాళికలను రూపొందించనున్నారు. సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన డ్రోన్ పైలెట్స్ వర ప్రసాద్, గోపాల్‌లు తాండూరు, వికారాబాద్ మున్సిపాలిటీల్లో దాదాపు నెల రోజుల పాటు సర్వే చేపట్టారు. ఈ రెండు మున్సిపాలిటీలకు సంబంధించి డ్రోన్ ద్వారా చిత్రీకరించిన మ్యాప్‌లను డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగానికి సర్వే ఆఫ్ ఇండియా అధికారులు అందజేశారు. భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసమే మాస్టర్ ప్లాన్ ను తయారు చేయనున్నారు.

### 25 ఏళ్లకు సరిపడా ప్రణాళిక

కేంద్ర ప్రభుత్వం రాబోయే 25 ఏళ్ల వరకు సంబంధించి పట్టణాల్లో పెరుగుతున్న మౌలిక వసతుల కల్పన, సమగ్రాభివృద్ధి కొరకు మాస్టర్ ప్లాన్ ద్వారా అమలు చేసే దిశగా డ్రోన్ సర్వేను చేపట్టింది. 25 ఏళ్లకు ఉపయోగపడేలా.. మున్సిపాలిటీ ఉపరితలం ఎత్తు, కుంటలు, చెరువులు, విస్తీర్ణం, చెరువులు, మార్కెట్ యార్డులు, సెల్టవర్లు, డ్రైనేజీ, రోడ్లు, ప్రధానమైన పంటలు, తాగునీటి సరఫరా, మరుగుదొడ్లు, సర్వే నంబర్‌ల వారీగా ప్లాన్, కోల్డ్ స్టోరేజీలు, మార్కెట్ల వారీగా రవాణా సదుపాయాలు, వ్యవసాయ భూమి, ఇళ్లు, చెట్లు, వాటర్ ట్యాంకులు, రైల్వే, బస్‌స్టేషన్లు, సాగు, తాగునీటి వనరులను డ్రోన్ సర్వే ద్వారా మ్యాపింగ్ చేశారు. మ్యాపింగ్‌ను, ఛాయా చిత్రాలను అనుసరించి భవిష్యత్తు తరాల అవసరాలకు తగ్గట్టుగా తయారు చేయబోయే మాస్టర్ ప్లాన్‌కు ఈ డిజిటల్ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుంది.

### ప్లానింగ్ పూర్తికి ఆరు నెలల సమయం

క్షేత్రస్థాయిలో చేపట్టిన డ్రోన్ సర్వే చిత్రాలు, రికార్డులను ఆసరాగా చేసుకొని 20 ఏళ్లకు పైబడిన మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయనున్నారు. అమృత్ 2.0లో భాగంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 20 మున్సిపాలిటీలను ఎంపిక చేయగా జిల్లాలో వికారాబాద్, తాండూరు మున్సిపాలిటీలు ఎంపికయ్యాయి. వికారాబాద్ మున్సిపాలిటీలో 21.12 స్క్వేయర్ కిలోమీటర్లు, తాండూరులో 21.02 స్క్వేయర్ కిలోమీటర్ల పరి?ధిని గుర్తించినట్లు డీటీసీపీ అర్బన్ ప్లానర్ హరిత తెలిపారు. తాండూరులో 6 వేల ఎకరాల విస్తీర్ణం గుర్తించమన్నారు. ఈ సర్వే నివేదికను డీటీసీపీ ద్వారా ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వివరించారు. సేకరించిన వివరాల ప్రకారం ప్రణాళికను పూర్తి చేసేందుకు ఆరు నెలల గడువు పడుతుందని ఆమె పేర్కొన్నారు. అలాగే సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన ఇద్దరు ప్రతినిధులం డ్రోన్ సర్వే చేశామని అందులో ఒకరైన వరప్రసాద్ తెలిపారు. ఛాయ చిత్రాలు తీసి సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయానికి అందజేశామన్నారు. 50 లక్షల జనాభా గల పట్టణాల్లో డ్రోన్ సర్వేను చేపట్టామని, పట్టణాలకు కావాల్సిన అవసరాలను సర్వే ద్వారా గుర్తిస్తారని పేర్కొన్నారు.

# పల్లెల్లో పడకేసిన ప్రత్యేకాధికారుల పాలన

యాచారం, : గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన పడకేసింది. దాంతో సమస్యల సుడిగుండంలో ప్రజలు సతమతమవుతున్నారు. పల్లెల్లో మురుగు కాలువల పరిస్థితి దయనీయంగా మారడంతో జనం దోమలతో వేగలేకపోతున్నారు. పలు గ్రామాల్లో తాగునీటి పైప్‌లైన్లు లీకవడంతో నీరు కలుషితమవుతోంది. మురుగునీటి వ్యవస్థ సరిగా లేకపోవడంతోనే రోడ్లపై మురుగు పరుగు పెడుతోంది. మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ గ్రామంలో చూసినా మురుగు కాలువల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది. మండల పరిధిలోని తాటిపర్తిలో నెల రోజుల క్రితం భూగర్భ డ్రైనేజీ పైప్ పగలడంతో మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. నానక్‌నగర్‌లో మురుగు నెల రోజులుగా రోడ్లపై పారుతోంది. పాఠశాల ఎదుట నీరు నిలుస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ ఇంకుడు గుంతలు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మేడిపల్లిలో తూంబాయికుంటలోకి మురుగు నీరు చేరుతుండటంతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం నుంచి నానక్‌నగర్ వెళ్లే దారిలో మురుగు ఎక్కడికక్కడే నిలుస్తోంది. అసంపూర్తి భూగర్భ డ్రైనేజీ పనులతో పాఠశాల నుంచి వెళ్లే పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇబ్బందిగా మారింది. చిన్నతూండ్లలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలోని కల్వర్టు నుంచి పంట పొలాలకు గ్రామంలోని మురుగు నీరు వెళుతుంటుంది. అయితే, కల్వర్టు వద్ద మురుగు నిలుస్తుండటంతో దోమలకు నిలయంగా మారింది. చౌదర్‌పల్లిలోని డ్రైనేజీలో మురుగు ఎక్కడికక్కడే నిలుస్తోంది. పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టకపోవడంతో చెత్తాచెదారంతో నిండిపోయి కాలువలు దోమలకు నిలయంగా మారాయని గ్రామస్తులు వాపోతున్నారు. కొత్తపల్లి, తక్కళ్లపల్లి, చింతపట్ల, మొండిగౌరెల్లి, నల్లవెల్లి గ్రామాల్లో మురుగు రోడ్లపై పారుతుండడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. యాచారం మండల కేంద్రంలో పుడమి పాఠశాల వద్ద మురుగు నిలుస్తుండటంతో దోమల బెడద తట్టుకోలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. గున్‌గల్‌లో హైదరాబాద్-నాగార్జునసాగర్ ప్రధాన రహదారికి ఆనుకొని మురుగు నిలుస్తున్నా పంచాయతీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గున్‌గల్‌లోని పలు వీధుల్లో మురుగు ఏరులై పారుతోంది. కాగా, ప్రతీ గ్రామంలో భారీ ఇంకుడు గుంతలు నిర్మిస్తేనే సమస్య తీరుతుందని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. కలెక్టర్ స్పందించి ఇంకుడు గుంతల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

మురుగు సమస్యను పరిష్కరిస్తాం

మురుగు నిల్వకుండా తగిన చర్యలు తీసుకుంటాం. నీరంతా నేరుగా భూమిలోకి వెళ్లేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం చేపడతాం. ప్రతీ గ్రామంలో వాడవాడలా, ఊరి చివరన భారీ ఇంకుడుగుంతలు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక రూపొందిస్తాం. ప్రజలు తప్పకుండా వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి.

– శ్రీలత, ఎంపీవో, యాచారం

# హైబ్రిడ్ పద్ధతిలోనే..

## తటస్థ వేదికపై భారత్ పాక్ పోరు

## చాంపియన్స్ ట్రోఫీపై ఐసీసీ

దుబాయ్: కొంతకాలంగా చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై నెలకొన్న ప్రతిష్టంభన తొలగింది. వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరిగే ఈ




మెగా వన్డే టోర్నీని హైబ్రిడ్ పద్ధతిన నిర్వహించనున్నట్టు ఐసీసీ ప్రకటించింది. దీంతో భారత్-పాక్ మధ్య మ్యాచ్‌లు తటస్థ వేదికపై జరుగనున్నాయి. అలాగే భారత్‌లో జరిగే 2025 మహిళల వన్డే వరల్డ్‌కప్, 2026 పురుషుల టీ20 వరల్డ్‌కప్, 2027 చాంపియన్స్ ట్రోఫీతో పాటు పాక్ నిర్వహించే మహిళల టీ20 వరల్డ్‌కప్‌లోనూ ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడించింది. అప్పుడు కూడా ఇరు జట్ల మధ్య మ్యాచ్‌లు తటస్థ వేదికలపైనే జరుగుతాయని తేల్చింది. 'ప్రస్తుత సీజన్ (2024-2027)లో భారత్-పాక్ జట్లు ఐసీసీ టోర్నీల్లో ఆడే అన్ని మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో జరిపేందుకు ఆమోదించాం. త్వరలోనే టోర్నీ షెడ్యూల్‌ను కూడా వెల్లడిస్తాం' అని ఐసీసీ ప్రకటించింది. అయితే వచ్చే ఏడాది ఫిబ్రవరి 23న భారత-పాక్‌ల మధ్య జరిగే మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభమవుతుందని సమాచారం. భద్రతా కారణాల రీత్యా భారత క్రికెట్ జట్టు పాక్‌లో పర్యటించేందుకు బీసీసీఐ అంగీకరించని విషయం తెలిసిందే. అటు కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతినివ్వకపోవడంతో, టోర్నీని హైబ్రిడ్ పద్ధతిన నిర్వహించాలని భారత్ కోరింది. అటు పాక్ మాత్రం దీనికి అంగీకరించలేదు. దీంతో కొద్ది రోజులుగా ఈ టోర్నీ నిర్వహణపై సస్పెన్స్ కొనసాగుతోంది. చివరకు పాక్‌ను హైబ్రిడ్ పద్ధతికి ఒప్పించడంతో కథ సుఖాంతమైంది. టోర్నీ ఆద్యంతం పాక్‌లోనే నిర్వహించాలని పట్టుబట్టినా ఎట్టకేలకు హైబ్రిడ్ పద్ధతికి ఆ దేశ క్రికెట్ బోర్డు పచ్చజెండా ఊపింది. అయితే ఇప్పుడు భారత్‌తో పాక్ మ్యాచ్‌లు ఎక్కడ జరుగుతాయనే ప్రశ్న అందరిలోనూ ఆసక్తిరేపుతోంది. రేసులో శ్రీలంక, యూఏఈ ఉన్నప్పటికీ ఐసీసీ మాత్రం ఎడారి దేశం వైపే మొగ్గు చూపే అవకాశం ఉంది. ఎందుకంటే ఇప్పటికే ఇక్కడ ఐపీఎల్, టీ20 వరల్డ్‌కప్‌లాంటి మెగా టోర్నీలు విజయవంతంగా జరిగాయి. దీనికి తోడు దుబాయ్, షార్జా, అబుధాబిలలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాలున్నాయి. అలాగే భారత్-పాక్ అభిమానులు కూడా సులువుగా ఇక్కడికి చేరుకోగలరు. అన్నింటికన్నా ముఖ్యంగా ఐసీసీ చైర్మన్ జైషాకు యూఏఈ నిర్వహణ సామర్థ్యంపై చక్కటి గురి ఉండడం కూడా ఓ కారణం కానుంది

# అశ్విన్ బాటలో రోహిత్, కోహ్లీ?



న్యూఢిల్లీ: సీనియర్ ఆఫ్ స్పిన్నర్ అశ్విన్.. అంతర్జాతీయ కెరీర్‌కు అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించడం ఫ్యాన్స్‌ను షాక్‌కు గురి చేసింది. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని.. మరికొన్ని రోజుల్లో ఇంకొందరు స్టార్ ప్లేయర్లు కూడా వీడ్కోలు పలుకుతారన్న ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. టీ20 వరల్డ్‌కప్ గెలిచిన వెంటనే రోహిత్, కోహ్లీ, జడేజా పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పడంతోనే అది మొదలైంది. ఇప్పుడు ఆస్ట్రేలియాతో సిరీస్ ముగిసేలోపు మరికొన్ని రిటైర్మెంట్లు ఉంటాయని భావిస్తున్నారు. గతకొన్ని రోజులుగా రోహిత్, కోహ్లీ ప్రదర్శన ఏమాత్రం ఆకట్టుకోవడం లేదు. వీరిద్దరూ జట్టుకు భారంగా మారారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు విరాట్ లండన్‌లో స్థిరపడతాడనే వార్తలు కూడా వినవస్తున్నాయి. ఈ పరిణామాలను గమనిస్తే అశ్విన్ బాటలోనే రోహిత్, కోహ్లీ కూడా నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఘోరపరాజయం తర్వాత బీసీసీఐ కూడా కఠిన నిర్ణయాలు తీసుకోవాలనుకొంటోంది. ఈ నేపథ్యంలో భారంగా మారిన ఆటగాళ్ల భవితవ్యం తేల్చడానికి చీఫ్ సెలెక్టర్ అగార్కర్‌ను ఏకంగా నెలరోజులపాటు ఆస్ట్రేలియాలోనే ఉండి పని చక్కబెట్టాలని ఆదేశించడంలో మర్మం అర్థమవుతోంది. ఆసీస‌తో మిగిలిన మరో రెండు టెస్ట్‌లు ముగిసే సరికి ఆయా ఆటగాళ్లు ఎవరో స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. రోహిత్ అసహనం చూస్తుంటే .. కెప్టెన్‌గా ఇదే అతడి చివరి సిరీసగా కనిపిస్తోంది. అనిల్ కుంబ్లే, గంగూలీ కూడా కెరీర్ ఉచ్ఛదశలో ఉన్నప్పుడే అశ్విన్ తరహాలో గౌరవంగా తప్పుకొన్నారు. ఎంతో కాలంగా భారత జట్టుకు మూలస్తంభాలైన రోహిత్, కోహ్లీ కూడా ఇదే బాటను అనుసరించే అవకాశాలున్నాయి. అయితే, ఏం జరగనుందో తెలియాలంటే మాత్రం మరికొన్ని రోజులు ఓపిక పట్టాల్సిందే.

# హైదరాబాద్‌లో మరో ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రం



హైదరాబాద్: నగరంలో మరో ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ బ్యాడ్మింటన్ గురు పుల్లెల గోపీచంద్ నగరంలో మూడో అకాడమీని ప్రారంభించాడు. ఇప్పటికే రెండు అకాడమీలతో ఎంతోమందిని తీర్చిదిద్దిన గోపీచంద్‌తో కలిసి కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తమ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ గచ్చిబౌలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో హై ఫెర్ఫార్మెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో ఆరు కోర్టులు, పూర్తిస్థాయి స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, సింథటిక్ ట్రాక్, కోచ్ డెవలప్‌మెంట్ కోర్సు సదుపాయం ఉన్నాయి. కార్యక్రమంలో అకాడమీ ట్రస్టీ ఎల్వీ సుబ్రహ్మణ్యం, కోటక్ మహీంద్రా బ్యాంకు హోల్ టైం డైరెక్టర్ శాంతి ఏకాంబరం, కోటక్ గ్రూప్ ప్రెసిడెంట్ జైమిన్ భట్, సైనా నెహ్వాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో అకాడమీ నెలకొల్పాలన్న తన ప్రతిపాదనకు వెంటనే అంగీకరించినందుకు కోటక్ మహీంద్రా బ్యాంకుకు గోపీచంద్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ అకాడమీ నుంచి మరికొందరు ప్రపంచ, ఒలింపిక్ చాంపియన్లు వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందించేందుకు అంతర్జాతీయ స్థాయి కోచ్‌లతోపాటు అధునాతిన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు అందిస్తున్నట్టు చెప్పాడు. శాంతి ఏకాంబరం మాట్లాడుతూ.. దేశం నుంచి ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించడం, క్రీడా మౌలిక సదుపాయాలను, మార్గాలను బలోపేతం చేయడంలో పుల్లెల గోపీచంద్‌తో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు. సైనా నెహ్వాల్ మాట్లాడుతూ.. గోపీచంద్ లాంటి కోచ్ దొరకడం తన అదృష్టమన్నారు.

## భారత్‌తో చివరి రెండు టెస్టులకు స్టార్ ప్లేయర్‌ను

# తప్పించిన ఆసీస్.. యువ ఆటగాడికి చోటు

### భారత్‌తో చివరి రెండు టెస్టులకు ఆసీస్ జట్టు ప్రకటన

### ఓపెనర్ మెక్‌స్వీనీ తప్పించి యువ ఆటగాడు సామ్ కొన్‌స్టాస్‌కు చోటు

### గాయం కారణంగా స్టార్ పేసర్ హేజిల్‌వుడ్ జట్టుకు దూరం

### జే రిచర్డ్‌సన్‌తో పాటు సీన్ అబాట్, బ్యూ వెబ్‌స్టర్‌లకు జట్టులో చోటు




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో మెల్‌బోర్న్, సిడ్నీలో జరిగే నాలుగో, ఐదో టెస్టు కోసం క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. అయితే, స్టార్ ప్లేయర్, ఓపెనర్ బ్యాటర్ నాథన్ మెక్‌స్వీనీ జట్టు నుంచి తప్పించింది. అతని స్థానంలో 19 ఏళ్ల యువ ఆటగాడు సామ్ కొన్‌స్టాస్‌కు చోటు కల్పించింది. దీంతో ఉస్మాన్ ఖవాజాతో కలిసి ఈ యంగ్ ప్లేయర్ ఓపెనింగ్ చేయనున్నాడు. కాగా, పింక్-బాల్ టెస్ట్‌కు ముందు కాన్‌బెర్రాలో టీమిండియాతో జరిగిన ప్రైమ్ మినిస్టర్స్ ప్రాక్టీస్ మ్యాచులో కొన్‌స్టాస్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. అలాగే గాయం కారణంగా స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ జట్టుకు దూరమయ్యాడు. అతని స్థానంలో జే రిచర్డ్‌సన్‌తో పాటు సీన్ అబాట్, బ్యూ వెబ్‌స్టర్‌లకు జట్టులో చోటు దక్కింది. ఈ మేరకు నాలుగు కొత్త ఎంపికలతో క్రికెట్ ఆస్ట్రేలియా సెలెక్టర్ల ఛైర్మన్ జార్జ్ బెయిలీ జట్టును ప్రకటించారు. స్కాట్ బోలాండ్, జే రిచర్డ్‌సన్ ఇద్దరిలో ఒకరు ఆస్ట్రేలియా తరపున ప్లేయింగ్‌లో జోష్ హేజిల్‌వుడ్ స్థానంలో ఆడతారని జార్జ్ బెయిలీ పేర్కొన్నారు.

చివరి రెండు టెస్టులకు ఆస్ట్రేలియా జట్టు ఇదే..

ప్యాట్ కమ్మిన్స్ (కెప్టెన్), స్టీవ్ స్మిత్, మార్నస్ లాబుషేన్, సామ్ కొన్‌స్టాస్, అలెక్స్ కేరీ, ఉస్మాన్ ఖవాజా, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, బ్యూ వెబ్‌స్టర్, సీన్ అబాట్, మిచెల్ స్టార్క్, నాథన్ లైయన్, జే రిచర్డ్‌సన్, స్కాట్ బోలాండ్, జోష్ ఇంగ్లిష్.

# అశ్విన్‌కు ఖేల్ రత్న అవార్డు ఇవ్వండి..

# కేంద్రానికి కాంగ్రెస్ ఎంపీ రిక్వెస్ట్

ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన భారత ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు ఇవ్వాలని కేంద్రానికి కాంగ్రెస్ ఎంపీ విజయ్ వసంత్ అభ్యర్థన చేశారు. ఈ విషయాన్ని ఆయన తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్‌లో ఒక పోస్టు పెట్టారు. అయితే గత బుధవారం బ్రిస్బేన్ టెస్టు ముగిసిన అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో రవిచంద్రన్ అశ్విన్ తన రిటైర్‌మెంట్ విషయాన్ని ప్రకటించారు. ఈ నేపథ్యంలో అశ్విన్ భారత క్రికెట్‌కు అందించిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఖేల్ రత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర యువజన క్రీడల మంత్రి మన్‌సుక్ మాండవీయను కోరారు. 'అశ్విన్‌కు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు ఇవ్వాలని క్రీడల మంత్రి మన్‌సుక్ మాండవీయను కోరాను. భారత క్రికెట్‌కు అశ్విన్ అందించిన సేవలకు అమూల్యమైనవి. ఆయన ఖేల్ రత్న అవార్డుకు అర్హుడు' అని ఎంపీ విజయ్ వసంత్ పేర్కొన్నారు. అశ్విన్ తన కెరీర్‌లో 106 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 537 వికెట్లు తీశాడు. అందులో 37 సార్లు ఐదేసి వికెట్ల చొప్పున పడగొట్టాడు. అదేవిధంగా బ్యాటింగ్‌లోనూ తనవంతు పాత్ర పోషించాడు. మొత్తం 3,503 పరుగులు చేశాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసుకున్న ఏడో బౌలర్‌గా అశ్విన్ గుర్తింపు దక్కించుకున్నాడు. అదేవిధంగా భారత్ బౌలర్‌లలో అనిల్ కుంబ్లే (619 వికెట్లు) తర్వాత రెండో బౌలర్‌గా నిలిచాడు.



# క్రికెట్ మేధావి

బ్యాటర్ బుర్రను చదివేసే మేధావి అతను. ఏ షాట్‌కు ఎలా వికెట్ పడగొట్టాలన్న ప్రణాళిక వేసుకునే ఇంజనీర్ అతను. బంతిపై పట్టు సాధించి వేళ్లతోనే మాయ చేసే మాంత్రికుడు. మొత్తంగా విభిన్నమైన అస్త్రాలతో ప్రత్యర్థి జట్టును కకావికలం చేయగల స్పిన్ యోధుడు. ప్రపంచ క్రికెట్‌లో అతికొద్ది మందికి మాత్రమే సాధ్యమయ్యే ఘనతలెన్నో అందుకున్న బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ ఆటను ముగించాడు. పద్నాలుగేళ్ల తన సుదీర్ఘ కెరీర్‌కు తెరదించుతూ ఆస్ట్రేలియా పర్యటనలో ఉండగానే అంతర్జాతీయ క్రికెట్ నుంచి వీడ్కోలు తీసుకుంటున్నట్టు ప్రకటించాడు. అనిల్ కుంబ్లే రిటైరయ్యాడు.. హర్భజన్ సింగ్ కెరీర్ చరమాంకంలో ఉన్నాడు. మరి.. దశాబ్దాలుగా భారత బౌలింగ్‌కు ప్రధాన ఆయుధంగా ఉన్న స్పిన్ దళాన్ని ముందుకు నడిపించేదెవరు? కుంబ్లే, హర్భజన్‌ల వారసత్వాన్ని కొనసాగించేదెవరు? ఇలాంటి సందేహాలు ముసురుకున్న వేళ భారత జట్టులోకి వచ్చాడు అశ్విన్. ఆరంభంలో సాధారణ బౌలర్‌గానే కనిపించినా, రానురాను తన శైలిని అసాధారణంగా మార్చుకున్నాడు. తన అమ్ములపొదిలోని ఒక్కో అస్త్రాన్ని బయటకు తీస్తూ ముందుకు సాగాడు. ఒక ఓవర్‌లో ఆరు బంతులను ఆరు రకాలుగా వేయగలిగే నైపుణ్యాన్ని సంతరించుకొని బ్యాటర్లకు కఠిన పరీక్షలా నిలిచాడు. బంతిని మధ్యవేలితో పట్టుకొని సంధించే క్యారమ్‌బాల్‌తో




ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లను ముప్పుతిప్పలు పెట్టడం అశ్విన్‌కే చెల్లింది. క్రీడాకారులు చిన్నప్పుడు ఆటలను కెరీర్‌గా ఎంచుకునే క్రమంలో చదువుపై అంతగా దృష్టి సారించరు. కానీ, అశ్విన్ అందుకు భిన్నం. క్రికెట్‌పై ఆసక్తి పెంచుకుంటూనే చదువులోనూ రాణించాడు. ఏకంగా ఇంజనీరింగ్ పట్టభద్రుడయ్యాడు. మొదట మీడియం పేసర్‌గా క్రికెట్‌లోకి అడుగుపెట్టినా, అమ్మ సూచనతో ఆఫ్ స్పిన్ బౌలింగ్‌కు మారడం, అతని కెరీర్‌కు ఎంతో దోహదం చేసింది. కెరీర్ ఆరంభంలో అశ్విన్‌కు మోకాలి నొప్పి సమస్యగా ఉండేది. ఆ సమయంలో అమ్మ..'పేస్ బౌలింగ్‌తో ఎక్కువగా ఎందుకు పరుగులు పెడతావు? కొన్ని అడుగులు వేసేలా స్పిన్ బౌలింగ్ వేయొచ్చు కదా' అని కుమారుడికి సలహా ఇచ్చింది. వెంటనే బౌలింగ్ తీరును మార్చుకొన్న అశ్విన్.. తర్వాతి కాలంలో స్పిన్నర్‌గా అత్యున్నతస్థాయికి ఎదిగిన తీరు అమోఘం. ఈ ఏడాది ఇంగ్లండ్‌తో సిరీస్ ఆడుతున్న సందర్భంలో తన తల్లికి గుండెపోటు వచ్చిందని తెలియడంతో పరామర్శకు వెళ్లి వచ్చి మళ్లీ ఆడడం అశ్విన్ అంకితభావానికి నిదర్శనం. 'ప్రతి ఒక్కరికీ వీడ్కోలు సమయం వస్తుంది.. ఇప్పుడు నా వంతు' అని అశ్విన్ మీడియా సమావేశంలో హుందాగా వెల్లడించి ఆట నుంచి తప్పుకొన్నాడు. ప్రతి ఆటగాడు ఏదో ఒకరోజు గుడ్‌బై చెబుతాడు. ఇందులో విశేషమేమీ లేకపోవచ్చు. కానీ, తానెంచుకున్న ఆటపై అతని ప్రభావం ఎంత అనేదే ప్రధానాంశం. 106 టెస్టులాడిన అశ్విన్ 537 వికెట్లు పడగొట్టాడు. అత్యధిక వికెట్లు సాధించిన భారత బౌలర్ల జాబితాలో అనిల్ కుంబ్లే తర్వాత రెండోస్థానంలో ఉన్నాడు. ఒక ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసిన ఘనతను 37 పర్యాయాలు అందుకున్నాడు. టెస్టుల్లో పదకొండుసార్లు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులను ఖాతాలో వేసుకున్నాడు. ఇన్నిసార్లు ఈ అవార్డు అందుకున్న ప్రథముడిగా శ్రీలంక దిగ్గజ బౌలర్ ముత్తయ్య మురళీధరన్‌తో సమంగా నిలిచాడు. స్పిన్నర్ అంటే తమకు అనుకూలమైన పిచ్‌లపై మాత్రమే ప్రభావం చూపగలరన్న ముద్రను చెరిపేసిన బౌలర్. బంతితోనే కాదు, బ్యాటుతోనూ సత్తాచాటిన ప్రతిభావంతుడు అశ్విన్. ఎన్నో సందర్భాల్లో తనదైన బ్యాటింగ్ ప్రదర్శనతో భారత జట్టు విజయాల్లో తోడ్పాటు అందించిన అతడు నాలుగువేలకు పైగా పరుగులు కూడా రాబట్టాడు. టెస్టుల్లో ఆరుసార్లు శతకాలు సాధించి ఆల్‌రౌండర్‌గానూ తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. ప్రత్యర్థి జట్టును జయించే క్రమంలో సారథి రచించే ప్రణాళికలు, వ్యూహాల్లో ఎన్నోసార్లు భాగస్వామి అయ్యాడు. ఆటను సునిశితంగా పరిశీలిస్తూ, వైవిధ్యమైన ఆలోచనలతో రాజుకు మంత్రి తరహాలో అండగా నిలవడంలోనూ అశ్విన్‌కు మరెవరు సాటిరారు. ఇలా తనకు అంది వచ్చిన ప్రతి పాత్రలో పూర్తిగా ఒదిగిపోయిన అతను ఆటకు వందశాతం న్యాయం చేశాడు. భారత క్రికెట్ చరిత్రలో తనకంటూ ప్రత్యేకమైన అధ్యాయాన్ని లిఖించుకొన్నాడు. క్రికెట్ అభిమానుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయే ఆటను ప్రదర్శించి కెరీర్‌ను పరిపూర్ణంగా ముగించాడు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710